neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 21 మంగళవారం, జూలై 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-

## ఉద్రిక్తంగా చలో పార్లమెంట్ పిలుపు

- సిజెపి కార్యకర్తల రాకతో పార్లమెంట్ వద్ద ఉద్రిక్త
- పోలీస్ బారికేడ్లను దాటుకుని వచ్చిన వేలదిమంది పోలీసుల లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం



**నీలగిరి వార్త :**

దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.



# క్యూర్ పరిధిలో... ఇందిరమ్మ ఇళ్ల పధకం

- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పథకంపై వివరణ
- నల్లగొండ జిల్లా నకిరేకల్ వాసి నాగరాజుకు లక్ష బహుమానం

**హైదరాబాద్,జూలై20నీలగిరి వార్త :**

క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల పధకం పేరును ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సహేతుకంగా వివరించిన నల్గొండ జిల్లా నకిరేకల్ గ్రామానికి చెందని కొండా నాగరాజుకు లక్ష రూపాయిల నగదు బహుమతిని మంత్రులు అందజేసి సత్కరించారు. ఈ పథకానికి పేరు సూచిస్తే లక్ష నగదు బహుమతిని ఇస్తామని గతంలోనే ప్రకటించారు. ఈ క్రమంలో నాగరాజుని అదృష్టం వరించింది. హైదరాబాద్ ప్రాంతంలోని క్యూర్ పరిధిలో తొలి విడతగా 16 నియోజవర్గాల్లో ప్రయోగాత్మకంగా నియోజకవర్గానికి 500 ఇళ్ల చొప్పన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తున్నారు. ...మిగతా 2 లో...

# దేశం అనేక... విజయాలను నమోదు చేస్తోంది...

- సజావుగా పార్లమెంట్ సమావేశాలు సాగాలి
- విక్రమ్ విజయవంతం.. యువకుల నైపుణ్యం
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ,జూలై20నీలగిరి వార్త :**

పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. ఈ సమావేశాలు నిర్మాణాత్మకంగా జరుగుతాయని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మోడీ మీడియాతో మాట్లాడారు. గత నెల రోజులుగా దేశంలో అనేక పరిణామాలు జరిగాయని వెల్లడించారు. అంతరిక్ష ప్రస్థానంలో నవశకం ప్రారంభమైందని తెలిపారు. ...మిగతా 2 లో...



## మూడు కాదు.. ఒక్క దాంట్లో గెలిచి చూపండి

- మరోమారు బిజెపి నేతలకు రాజాసింగ్ సవాల్

**హైదరాబాద్,జూలై20నీలగిరి వార్త**

నగరంలో మూడు కార్పోరేషన్లు గెలుస్తామని బిజెపి నేతలు ప్రకటించడాన్ని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఎద్దేవా చేశారు. మూడు కాదు.. ఒక్కటైనా గెలిచి చూపాలని విమర్శలు గుప్పించారు.

...మిగతా 2 లో...



## జాతీయ పోలీస్ అకాడమీలో లైంగిక వేధింపుల వ్యవహారం

- ఆత్మతహత్యకు యత్నంచిన ట్రైనీ ఐపిఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి

**హైదరాబాద్,జూలై20నీలగిరి వార్త**

లైంగిక ఆరోపణల నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారం ఉత్కంఠగా మారింది.

...మిగతా 2 లో...



# ప్లాట్ల కోసం పది వరకు దరఖాస్తుల స్వీకరణ...

- రూ.10 వేలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్ల బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రులు

**హైదరాబాద్,జూలై20నీలగిరి వార్త :**

క్యూర్ పరిధిలో ప్లాట్ల కోసం ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్దిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ప్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ...మిగతా 2 లో...

## అమిత్ షాతో ధర్మేంద్ర ప్రధాన్ భేటీ

- సిజెపిని చర్చలకు పిలిచిన జెపి నడ్డా

**న్యూఢిల్లీ,జూలై20నీలగిరి వార్త**

సిజెపి కార్యకర్తల చలో పార్లమెంట్ పిలుపుతో ఢిల్లీలో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్లమెంట్ భవనం లోపల వీరి భేటీ జరిగినట్లు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.





## ప్రభుత్వాసుపత్రుల్లో రక్షణ లేకుండా పోయింది

- ఇందిరమ్మ పాలనలో బాలింతకు కూడా భరోసా లేదు
- బాన్సువాడ ఘటనపై స్పందించన ప్రభుత్వం

**హైదరాబాద్,జూలై20నీలగిరి వార్త :**

ఇందిరమ్మ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. బాన్సువాడ మాతా శిశు ఆస్పత్రిలో చికిత్స వికటించి, నిమ్స్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ..

...మిగతా 2 లో...



## పామాయిల్ పెంపకం రైతులకు ఎంతో మేలు

- వర్షాభావంలోనూ పంటరకు ఢోకా లేదు
- పామాయిల్ ధరల పెంపునకు కృషి చేస్తున్నాం
- అంజనాపురంలో గోడ్రెజ్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**ఖమ్మం,జులై 20( నీలగిరి వార్త :**

ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. ...మిగతా 2 లో...

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం:

ప్రత్యేకాధికారి పి. కవిత:

**నీలగిరి వార్త**

రామడుగు మండలం వెధిర కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో కోనరావుపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో 6వ తరగతిలో -18 సీట్లు 7వ తరగతిలో-15 సీట్లు 9వ తరగతిలో-03 సీట్లు మొదటి సంవత్సరం(సిఇసి) గ్రూ(ఎంపీహెచ్డబ్ల్యు) గ్రూపులో-10 సీట్లు ర్హత కలిగిన విద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి పి. కవిత తెలిపారు. ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఉంటుందని పూర్తి వివరాల కొరకు వెదిర కోనరావుపేటలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సంప్రదించగలరని ప్రత్యేక అధికారి పి. కవిత పేర్కొన్నారు.

# గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో యన్ వల్లి నాయగం సప్తతి ఆధ్వర్యంలో దేవాలయ నమూనా





**దేవరకొండ నీలగిరి వార్త**

మినీ తిరుపతిగా రూపుదిద్దు కుంటున్నటువంటి దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మరింత అధునాతన మైనటువంటి నిర్మాణాలతోపాటు దేవాలయ వాస్తు శాస్త్ర పండితులు ఎన్ వల్లినాయగం సప్తతి చేతుల మీదుగా దేవాలయ నిర్మాణ నమూనాను సోమవారం స్వయంగా సత్పతి దేవాలయని సందర్శించి రూపొందించడం జరిగింది. దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి భవిష్యత్తులో నిర్మాణం చేయవలసిన పనుల గురించి చర్చించడంతోపాటు దేవాలయ నిర్మాణ నమూనా తయారు చేసి కమిటీ వాళ్లతో చర్చించినట్లు తెలిపారు. ఆలయ పడమర ఉత్తర దక్షిణ భాగమును మండపం ఎగ్జిట్ చేస్తూ నిర్మాణం చేయవలసినదిగా కోరడం జరిగిందని తెలిపారు. ఆలయ ఉత్తర దక్షిణ పడమర భాగంలో మూడు రాజగోపురంలో నిర్మాణం చేయవలసిందిగా నమూనా చిత్రాల్లో అందించామని ఈ మూడు రాజగోపాలు తూర్పు రాజగోపురం కలుపుకొని నాలుగు పక్కల ప్రకారం మండపం నిర్మాణం చేయవలసిందిగా సూచించినామని తెలిపారు .ఇట్టి మండపంలో ఈశాన్య భాగంలో యాగశాల నిర్మాణం ఆగ్నేయ భాగంలో ఫ్రూట్ నిర్మాణము శ్రీ వకుల దేవి విగ్రహంతో కలిపి నిర్మించడం నైరుతి బాగా లో శ్రీ వరాహ స్వామి ఆలయం వాయువ భాగంలో పవళింపు సేవ మండపం అద్దాల మండపం నిర్మాణం చేయవలసినదిగా సూచించామని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయం కూడా నిర్మాణం చేయవలసినచో దినదినాభివృద్ధి చెందుతూ మరియు ఈశాన్య భాగంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మించడం కూడా జరుగుతుందని తెలిపారు. ఉత్తరం మే ఈ పనులకు గాను కావలసిన ప్లాన్ నమూనా తయారు చేసి కమిటీ వాళ్ళ ముందు ఆమోదం పెట్టడం జరిగిందని కమిటీ వాళ్లు ఆమోదించిన వెంటనే దేవస్థాన ఆవరణలో హద్దులు నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ ,ప్రధాన కార్యదర్శి, దొడ్డి అశోకు సముద్రాల ధనంజయ ,పానుగంటి మల్లయ్య, చిలువేరు చంద్రమౌళి ,బొడిగ రవీందర్ గౌడ్ ,పున్న వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు, ఏఎస్ రెడ్డి పందిరి శేఖర్ ,కుంచకూరి లక్ష్మణ్ ,కర్నాటి పురుషోత్తం, కర్నాటి జనార్ధన్, చిలువేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి







**నల్లగొండలో జరిగిన ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనే సంసిద్ధత, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం మరియు సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం**

**మంత్రులతో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ రాష్ట్ర మంత్రులను కోరారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెండ్లిపాకల 7 ఎంఎల్‌డీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద ఇటీవల మరమ్మత్తులు చేసిన 33/415 ట్రాన్స్‌ఫార్మర్‌కు అదనంగా మరో ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు, బాట్లపల్లి పంప్‌హౌస్‌లో అదనపు మోటార్‌ను ఏర్పాటు చేయాలని మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనలు అమలైతే తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండదని వివరించారు. అలాగే డిండి ప్రాజెక్టు నుంచి ఇప్పటికే సాగునీటిని విడుదల చేసినందున, ప్రాజెక్టులో తగినంత నీటి నిల్వలు ఉన్న నేపథ్యంలో వానాకాలం పంటలకు ఆటంకం లేకుండా సాగునీరు అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు. దీనిపై మంత్రి వెంటనే స్పందించి, రైతులకు నిరంతరాయంగా సాగునీరు అరేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, లిరానున్న ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలనిలిసూచించారు. వ్యవసాయ శాఖ సూచనలను పాటిస్తూ పంటల ఎంపిక చేసుకుంటే రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని అన్నారు.

నియోజకవర్గ ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ స్పష్టం చేశారు.

# చేనేత సమస్యల పరిష్కారానికి కృషి






**రూ.87.90 కోట్ల రహదారి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి ,జూలై 20:**

మునుగోడు నియోజకవర్గంలో చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మునుగోడులో జరిగిన చేనేత సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నియోజకవర్గంలోని అన్ని చేనేత సహకార సంఘాల ప్రతినిధులతో సమావేశమై సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విడతల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. మునుగోడు చేనేత పరిశ్రమకు పేరొందిన ప్రాంతమైనప్పటికీ మరమగ్గాల ప్రభావంతో సంప్రదాయ కార్మికులు ఉపాధి, ఆదాయ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలో రూ. 87.90 కోట్లతో చేపట్టనున్న మూడు ఆర్‌అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మునుగోడు మండలం కోతులారం--కొంపెల్లి రహదారికి రూ. 19.50 కోట్లు, చండూరు మండలం ధోనిపాముల--కొంపెల్లి రహదారికి రూ. 37.90 కోట్లు, మర్రిగూడ మండలం శివన్నగూడ--తెరటుపల్లి రహదారికి రూ. 30.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో ఆర్‌అండ్‌బీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మొదటి బహుమతి గెలిచిన గోగువారిగూడెం క్రికెట్ జట్టు

**కెప్టెన్ గా ధైద రంజిత్ ఆధ్వర్యంలో టోర్నమెంట్ అంతట అద్భుత ప్రదర్శన**

**నీలగిరి వార్త /మిర్యాలగూడ /జులై 20**

గోగువారిగూడెం గ్రామ క్రికెట్ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి గోదోరి గూడెం లో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో ఆ ఊరినే ఫైనల్ లో ఓడించి మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. టోర్నమెంట్ అంతటా జట్టు సభ్యులు సమష్టిగా రాణించి, క్రమశిక్షణతో కూడిన ఆటతీరుతో కెప్టెన్ ధైద రంజిత్ ఆధ్వర్యంలో ప్రత్యర్థి జట్లను అధిగమించి విజేతలుగా నిలిచారు. ఈ విజయంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ జట్టు సభ్యులకు అభినందనలు తెలిపారు. యువ క్రీడాకారుల కృషి, పట్టుదల, జట్టు సమన్వయం ఈ విజయానికి ప్రధాన కారణమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫీ, నగదు బహుమతి అందజేయగా, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి గోగువారిగూడెం గ్రామానికి మరింత పేరు ప్రతిష్టలు తెస్తానని కెప్టెన్ రంజిత్ వ్యక్తం చేశాడు



# దేవరకొండలో సీజ్ చేసిన వాహనాల బహిరంగ వేలం

**3.77 లక్షల ఆదాయం**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ జిల్లా పంచాయతీ అధికారితో డీపీఈఓ కలిసి దేవరకొండ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో సోమవారం పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతూ మొత్తం 10 వాహనాలకు వేలం పాట నిర్వహించినట్లు తెలిపారు. ఈ వాహనాల ప్రారంభ ధర (అప్సెట్ వ్యాల్యూ) ?2,66,000గా నిర్ణయించగా, బహిరంగ వేలంలో పోటీపడి ?3,20,000 పలికినట్లు వెల్లడించారు. దీనికి తోడు ?57,600 జీఎస్టీ రూపంలో వసూలైందని, వేలం పాట మరియు జీఎస్టీ కలిపి మొత్తంగా ?3,77,600 ప్రభుత్వం సేకరించిందని తెలిపారు. పారదర్శకంగా నిర్వహించిన ఈ వేలంలో పలువురు బిడ్డర్లు పాల్గొని వాహనాలను దక్కించుకున్నారని స్థానిక పోలీసులు తెలియజేశారు.






# అన్నదాతల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం**

**నీలగిరి వార్తా**

జిల్లాలో సాగునీరు, విద్యుత్ అందక రైతన్నలు తీవ్ర నిరాశ లో కూరుకుపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవ డంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లాలోని డి-83, డి-86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో, అలాగే వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను సమృద్ధి గా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పట్టించుకోకుం డా నిర్లక్ష్య వైఖరి అవలంబి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనాక్షమం, హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, అన్నదా తలకు అండగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శనిగరం రమేష్, జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాసు,భూషణ్, వేణి శ్రీనివాస్ గౌడ్,తూడి రవీందర్, మనోహర్,కొమ్మరిశెట్టి రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నీళ్లు లేవు.. కూలీలకు పనిలేదు: బొల్లం మల్లయ్య యాదవ్




### చిలుకూరులో పంట పొలాల పరిశీలన.. రైతులు, వ్యవసాయ కూలీలతో మాజీ ఎమ్మెల్యే భేటీ

**నీలగిరి వార్త :**

చిలుకూరు మండల కేంద్రంలోని పంట పొలాలను పరిశీలించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రైతులు, వ్యవసాయ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాగునీటి కొరతతో నాట్లతో పచ్చగా కళకళలాడాల్సిన పొలాలు బీడుగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలపై నిపుణులు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం తగిన ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. భూగర్భ జలాలు తగ్గిపోవడంతో బోర్లలో నీరు అందక రైతులు పరిమిత విస్తీర్ణంలోనే సాగు చేస్తున్నారని, రైతులు వ్యవసాయం చేయలేక పోతే వ్యవసాయ కూలీలకు కూడా ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు తప్పవని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు పనుల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. సాగునీటి లభ్యతపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వడంతో పాటు కరువు నివారణ చర్యలను అత్యవసరంగా చేపట్టి రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు గ్రామ ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య సొసైటీ చైర్మన్ అలస కాని జనార్ధన్ చిలుకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జానకి రామాచారి తాళ్లూరి శ్రీనివాస్, బండి కాశయ్య, అంబాల వెంకటి, బెల్లంకొండ సైదులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# “మాట నిలబెట్టుకోండి కేటీఆర్... రాజకీయ సన్యాసమా? ప్రజలకు క్షమాపణా?”






### 70,664 ఉద్యోగాలు ఇచ్చాం... రాజకీయ సన్యాసం తీసుకుంటారా? -- కేటీఆర్‌కు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సవాల్

**నీలగిరి వార్త :**

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఈరోజు రామగుండంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పాల్గొని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 70,664 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని స్పష్టం చేశారు. “70 వేల ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు అయితే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు అధికారిక లెక్కలు మీ ముందున్నాయి. మీ మాటకు కట్టుబడి రాజకీయ సన్యాసం తీసుకుంటారా? లేక తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగ యువతకు బహిరంగ క్షమాపణ చెబుతారా” అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో కుమ్మక్కై కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తోందని విమర్శించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ అంగీకరించరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రిజర్వేషన్ నిబంధనలకు అనుగుణంగా త్వరలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి మరిన్ని ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, సర్పంచులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు ...

# ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి.




### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**నీలగిరి వార్త**

ప్రజావాణిలో ప్రజలు అందజేసిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాస్తులను స్వీకరించామని తెలిపారు. అధికారులు ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, జిల్లాలో జరిగే ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ తదితర అంశాలపై సమీక్షించారు. సీఎం ప్రజావాణికి సంబంధించి 57 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించి, ఆయా సమస్యలపై తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్ఓ వసంత కుమారి, ఆర్డీఓ హరికృష్ణ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డితో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా గోరక్షక్ సభ్యత్వ నమోదు.

**నీలగిరి వార్త :**

గోమాతకు జాతీయ గౌరవం కల్పించాలని, గోసేవ మరియు గో సంరక్షణ కోసం సమగ్ర చట్టాన్ని ప్రభుత్వం రూపొందించాలని కోరుతూ దేశవ్యాప్తంగా కొనసాగుతున్న గోరక్షక్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగాసోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా సాగిస్తున్నట్లు గోరక్షక్ అందె అభిలాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అందె అభిలాష్ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో గోరక్షక్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు గోమాతకు జాతీయ గౌరవం కల్పించడం, గోసేవ మరియు గో సంరక్షణ కోసం సమగ్ర చట్టాన్ని రూపొందించాలనే ఉద్యమ లక్ష్యాలను వివరించి సభ్యత్వ ఫారాలను అందజేశారు. అనంతరం పలువురు భక్తులు స్వచ్ఛందంగా సభ్యత్వ ఫారాలను పూరించి ఈ ప్రజా ఉద్యమానికి తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా అందె అభిలాష్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఈ ప్రజా ఉద్యమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి మండలం, ప్రతి ఆలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తరించి, గోసంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. గోమాతకు జాతీయ గౌరవం కల్పించడం, గోసేవ మరియు గో సంరక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని ప్రభుత్వం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు..అదేవిధంగా జూలై 27న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతును తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, ఆలయాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తరించనున్నట్లు పేర్కొంటూ, ఆసక్తి ఉన్న వారు తమ గ్రామ దేవాలయాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోరక్షకులు వంగల రితీష్ కుమార్, కనపర్తి సాయిచరణ్ పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావడానికి లేదా సభ్యత్వ ఫారాలు పొందడానికి 9951664741 నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు.



## కట్టరాంపూర్ పీహెచ్‌సీని పరిశీలించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**నీలగిరి వార్త**

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సోమవారం కట్టరాంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై ఆరా తీశారు. అలాగే డెంగ్యూ, మలేరియా, కుక్క, కోతి కాట్లు, వైరల్ జ్వరాల పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి రోగులకు తక్షణ చికిత్స అందించాలని సూచించారు. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా సమయపాలనతో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సాయిరాజ్, వైద్య సిబ్బంది సాగర్, పావని, శ్వేత, సుమతి, చల్మెడ హాస్పిటల్ ట్రైనీ డాక్టర్లు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం...

### గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులు స్వీకరించిన రామగుండం సీపీ

**నీలగిరి వార్త**

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,వారి సమస్యలకు సత్వర పరిష్కారం చూపడంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే లక్ష్యంగా ప్రతి సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు.సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి,సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,వారి సమస్యలను ఓర్పుతో విని,ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి,చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా ఫిర్యాదుదారులకు పోలీస్ శాఖపై మరింత భరోసా, విశ్వాసం పెరుగుతుందన్నారు.ప్రజలు, బాధితులు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా చట్టపరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

నీలగిరి వార్త

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ లో గల సాన గార్డెన్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కమాన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 1979- 80 సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఒకే చోట కలుసుకొని సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి సామాన్య శాస్త్ర ఉపాధ్యాయుడు దన్నమనేని రాజేశ్వరరావు ను మెమెంటో అందజేసి పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ సందర్భంగా 46 సంవత్సరాల తర్వాత ఈ కలయిక ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్తి బాధ్యతలు తీసుకున్న జబ్బార్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలిపారు. మళ్లీ త్వరలోనే సకుటుంబ పరివారంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేసుకుందామని అలాగే ఎవరికైనా ఆపద వస్తే ఆదుకోవడం మనందరి ధర్మమని పేర్కొన్నారు. అలనాటి పూర్వ విద్యార్థి ఒకరికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని తోటి విద్యార్థులు అందజేశారు. అలాగే అలనాటి ముచ్చట్లు నెమరేసు కున్నారు .ఆనందంగా ఆటపాటలతో గడిపారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ చైర్మన్ సాన రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి రాజశేఖర్, కొలిపాక మల్లయ్య, కే ఉపేందర్, కే రాజమల్లు, దెబ్బేట రాములు, లయ శెట్టి రాజా లింగయ్య, దెబ్బేట నారాయణ, ఎం వెంకటరెడ్డి, డి రవీందర్, గుమ్మడి భూమయ్య, ఎలా పోయిన రాములు, ఎం వెంకటరెడ్డి,ముస్త్యాల రమేష్, టి సత్యనారాయణ, గుండ వెంకటరమణ, మెట్టు గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఆటో అన్నలతో ఆప్ నాయకులు ముఖాముఖి.

నీలగిరి వార్త

జయశంకర్ భూపాలపల్లి ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఆటో అన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం కోసం ఆటో అన్నలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తీసుకురావడం వలన ఆటో అన్న లు ఆర్థికంగా దెబ్బ తిన్నారని అన్నారు . వారిని ప్రభుత్వం ఆదుకుంటామని, నెలకు 12000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ లకు ఇచ్చిన హామీ మేరకు 12000 రూపాయలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు . అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం, పెట్రోల్ ,డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతూ ఆటోవాళ్ళను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. పెరిగిన ధరల వలన ఆటోలు నడవడం చాలా కష్టంగా ఉందని అన్నారు. వచ్చిన డబ్బులు డిజిల్ ఖర్చు, గ్యాస్ ,ఆటో రిపేర్ ఖర్చులకు సరిపోతుందని ఇంల్లు గడవడం కూడా చాలా కష్టంగా ఉందని అన్నారు. ఆటో కార్మికులందరికీ ఒక సెపరేట్ ఆటో అన్న కార్డ్ ను ఏర్పాటు చేసి వారికి పూర్తి ఉచిత విద్య , వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఆటో అన్నలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకపోతే అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ పట్టణ నాయకులు మురళి , శివ , వట్టం ప్రశాంత్, ఆటో అన్నలు పాల్గొన్నారు.




# మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణలు..

## బాధ్యులను సస్పెండ్ చేయాలని జనసేన డిమాండ్

నీలగిరి వార్త

కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంలో మహిళా ఉద్యోగిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సంబంధిత ఉద్యోగులను వెంటనే సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ నియోజకవర్గ జనసేన నాయకుడు కాస రాజు ఆధ్వర్యంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు కాస రాజు, రాజీ రెడ్డి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులను ఫోన్‌ల ద్వారా వేధించడం, బెదిరింపులకు పాల్పడడం, ఉద్యోగ భద్రత పేరుతో ఒత్తిడి చేయడం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మేయర్ కొలగాని శ్రీనివాస్ ఈ అంశాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, చర్చించి శాఖాపరమైన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వీర్ల శ్రీనివాస్, అన్వేష్ రెడ్డి, పొన్నాల తిరుపతి, మహాదేవ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆగస్టు నుంచి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ.

నీలగిరి వార్త

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో మరోసారి ప్రజా పంపిణీ వ్యవస్థ లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసు కుంది,3 నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణ యం తీసుకున్నట్టు తెలుస్తుంది. వచ్చే నెల ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబరు నెలలకు సంబంధిం చిన రేషన్ బియ్యా న్ని ఒకేసారి అందిం చనున్నారు. ఈ మేర కు కేంద్రం ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయ టంతో ఆగస్టు 1 నుంచి మూడు నెలల బియ్యం పంపి ణీకి పౌర సరఫరాల శాఖ అధికారులు ఏర్పా ట్లు చేస్తున్నారు. సాధారణంగా ప్రతి నెల మొదటి 15 రోజులు మాత్రమే డీలర్లు రేషన్ బియ్యం ఇచ్చేవారు. వచ్చే నెలలో 3 నెలల రేషన్ ఒకేసారి ఇవ్వ నుండటంతో ఆగస్టు లో 31 రోజులు దుకాణాలు తెరచి బియ్యం అందించా ల్సి ఉంది. ప్రతి రేషన్ కార్డుదారు మూడు సార్లు వేలి ముద్రలు వేయాల్సి ఉంటుంది.



# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో రాజకీయాలకు తావుండొద్దు: కలెక్టర్‌కు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతి

నీలగిరి వార్త

కరీంనగర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించి, అర్హులైన పేదలకే ఇండ్లు అందేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్ చిత్తమిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఇండ్ల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వకుండా నిబంధనల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఆరెపల్లి గ్రామంలో గతంలో రోడ్డు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయిన వారికి అప్పటి కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసి, నిజమైన అర్హులను గుర్తించి, లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా ప్రకటించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చెస్ క్రీడతో మేధోసంపత్తి పెంపు.

నీలగిరి వార్త

అంతర్జాతీయ చదరంగం దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా చెస్ అసోసియేషన్ వేడుకలుఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ చెస్ డే సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో చెస్ ప్రాముఖ్యతను గూర్చి ఘనంగా వివరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేసి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మరియు గౌరవాధ్యక్షులు పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ, చెస్ క్రీడ మానసిక వికాసానికి, ఏకాగ్రత, మేధోసంపత్తి పెంపొందించుకోవడానికి, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి, స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించడానికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత చెస్ క్రీడను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే అసోసియేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ, అతి త్వరలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారీ స్థాయిలో మెగా ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా క్రీడాకారులు పాల్గొనేలా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించి, చెస్ క్రీడాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ సభ్యులు అసిఫ్, రాం నారాయణ, సుమన్, దేవేందర్, శ్రీరాములు, కిరణ్, సంతోష్, శంకరయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల కష్టాలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

## - కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ తీవ్ర ఆగ్రహం

నీలగిరి వార్త

జిల్లాలో సాగునీరు, విద్యుత్ అందక రైతన్నలు తీవ్ర నిరాశ లో కూరుకుపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవ డంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జిల్లాలోని డి-83, డి-86 కాలువల ద్వారా రైతులకు సకాలంలో సాగునీరు అందించడంలో, అలాగే వ్యవసాయానికి సరిపడా విద్యుత్‌ను సమృద్ధి గా సరఫరా చేయడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను పట్టించుకోకుం డా నిర్లక్ష్య వైఖరి అవలంబి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీరు,నిరంతర విద్యుత్ సరఫరాను కల్పించి ఆందోళ నలో ఉన్న రైతులను ఆదు కోవాలని వారు డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని, అన్నదా తలకు అండగా నిలుస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శనిగరం రమేష్, జిల్లా నాయకులు కంకణాల జ్యోతి బాసు,భూషణ్, వేణి శ్రీనివాస్ గౌడ్,తూడి రవీందర్, మనోహర్,కొమ్మరిశెట్టి రమేష్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ మండలంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్త్యంతర శిక్షణ ప్రారంభం

నీలగిరి వార్త

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనను అందించి విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఫ్లీచీ) కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్త్యంతర శిక్షణ శిబిరాన్ని సోమవారం మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు.రాఘవపేట్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మండలంలోని 59 మంది ప్రాథమిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2022 నుంచి అమలు చేస్తున్న ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమం ద్వారా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత ప్రాథమిక నైపుణ్యాలను నిర్దేశిత స్థాయికి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు.ఈ శిక్షణలో నూతన బోధనా పద్ధతులు, కార్యాచరణ ఆధారిత అభ్యాసం, విద్యార్థుల అభ్యసన స్థాయిల అంచనా, బోధన-అభ్యసన సామగ్రి వినియోగం, సమర్థవంతమైన తరగతి గది నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మల్లాపూర్ మండలంలో ఈ శిక్షణను రెండు విడతలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి విడత జూలై 20, 21, 22 తేదీల్లో, రెండో విడత జూలై 27, 28, 29 తేదీల్లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్స్ విజయకుమార్, ప్రవీణ్ , మహేశ్ సందర్శించారు. రిసోర్స్ పర్సన్స్ గా శివకుమార్, రాజేందర్, నిరంజన్, రాజమల్లేష్ వ్యవహరించారు.ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల అభ్యసన ఫలితాలు గణనీయంగా పెరుగుతాయని మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

నీలగిరి వార్త

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామారావు మాట్లాడుతూ జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుడిపాటి జయపాల్ రెడ్డి ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు ఏర్పాటు చేయడం అభినందనీయన్నారు. ప్లాంటు ఏర్పాటు కోసం సుమారు 8లక్షల రూపాయలు ఖర్చు అయ్యాయని, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన జయపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి సతీమణి సరిత, ఉప సర్పంచ్ జనగామ రాజెశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎడ్ల సువర్ణ(సునియం), విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ తక్కలపల్లి వెంకటరావు, బిజెపి మండలాధ్యక్షుడు పారుపల్లి కొండారెడ్డి, టి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవల్లి కొండారెడ్డి, ఏఎం సి డైరెక్టర్ తునికి రవి, రాజపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, చిలుకూరి సర్పంచ్ అంతడుపుల కస్తూరి పాలకవర్గం, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలసిన హాకీమాబాద్ కాలనీ వాసులు

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (జులై 19):**

యాదగిరిగుట్ట దేవాలయం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము ధర్మకర్తగా ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ చింతలకుంటకు చెందిన మాజీ కౌన్సిలర్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ నియమితులైన సందర్భంగా మనసురాబాద్ డివిజన్ హాకీమాబాద్ కాలనీ వాసులు ఆదివారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి,శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన హుస్సేన్ షరీఫ్, ముకారం, రైముల్, సాదిక్, జహంగీర్, ఇమ్రాన్ ఖాన్, కృష్ణవేణి గ్రూప్స్ ఆఫ్ స్కూల్ ఫౌండర్ అండ్ చైర్మన్ ముస్తఫా షరీఫ్ ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



## దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారి నుండి రక్షణ కల్పించాలి

### పొలానికి వెళ్లే దారిని పునరుద్ధరించాలి

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితురాలు గొల్ల అంతమ్మ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సివిల్ కోర్టులో కేసు నడుస్తుండగానే, మా వ్యవసాయ భూమిలో ఉన్న చెట్లను నరకమని, పొలానికి దారి లేకుండా గుంతలు తవ్వి, మమ్మల్ని ప్రాణభయానికి గురిచేస్తున్న పక్క పొలం వాళ్ళ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితురాలు గొల్ల అంతమ్మ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, వికారాబాద్ మండలం, పుల్మద్ది గ్రామంలో నాకు, నా కుమారునికి కలిపి సర్వే నంబర్ 327లో 1 ఎకరా 06 గుంటల వ్యవసాయ భూమి ఉందనీ అన్నారు. ఈ భూమిపై మాకు సంపూర్ణ హక్కులు ఆధీనం కలిగి ఉన్నామనీ ,ఈ భూమిలో మా కుటుంబ జీవనోపాధికి ఆధారమైన ఒక పెద్ద మామిడి చెట్టు, చింత చెట్టు ఉన్నాయనీ అన్నారు.మా పక్క పొలం వాళ్ళు గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం సరిహద్దు కొలతల విషయంలో కోర్టును ఆశ్రయించగా, ప్రస్తుతం సదరు వివాదంపై సివిల్ కోర్టులో 36/2022 అనే సివిల్ కేసు విచారణలో ఉందనీ అన్నారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, చట్టాన్ని లెక్కచేయకుండా మా పక్క పొలం వాళ్ళు గొల్ల రాంచంద్రయ్య, గొల్ల వెంకటయ్య, గొల్ల శ్రీశైలం నిత్యం నన్ను మహిళా అని చూడకుండా నా కుమారుడి పై తీవ్ర స్థాయిలో దౌర్జన్యానికి దిగుతు, బూతులు తిడుతున్నారు.




చట్టబద్ధమైన కోర్టు విచారణ నడుస్తుండగా ఇలాంటి దౌర్జన్యాలకు మా భూమిలో ఉన్న మామిడి చింత చెట్లను బలవంతంగా నరికివేయాలని బెదిరిస్తున్నారనీ అన్నారు. మేము పొలానికి వెళ్లకుండా అడ్డుకుంటూ దారి లేకుండా అక్రమంగా గుంతలు తవ్వి





తీవ్ర అవరోధాలు సృష్టిస్తున్నారు. తమరు ఈ విషయమై తక్షణమే స్పందించి మా భూమిలోని చెట్లకు, మా ప్రాణాలకు రక్షణ కల్పించి, పొలానికి వెళ్లే దారిని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోగలరని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## మియాపూర్ లో యలమంచి ఉదయ్ కిరణ్ దంపతులు నిర్వహించిన రాజాశ్యామల యాగం

### శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్,పలువురు ప్రముఖులు కాలనీ వాసులు

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్. ఎస్టేట్స్ కమ్యూనిటీ హాల్‌లో గంగాధర శాస్త్రి , శ్రీమతి రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ జగదాంబిక వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా, మియాపూర్ యువ నాయకులు, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ శ్రీమతి నవ్యశ్రీ దంపతులు నిర్వహించిన రాజశ్యామల యాగం మరియు శ్రీ వారాహి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం జగదీశ్వర్ గౌడ్ వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించి, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సంజీవ్ రెడ్డి, వీరేంద్ర గౌడ్, కృష్ణ, మన్నెపల్లి సాంబశివరావు, కేవీ రావు, రాచమల్ల కృష్ణ గౌడ్ దంపతులు, రవి కుమార్, కావూరి ప్రసాద్, రవీంద్ర రెడ్డి, అశోక్ గౌడ్, వెంకటేశ్వర్లు, బాబ్జీ, సింధూర సుధీర్, ఎం.డి. షా, కేశవరావు, సత్య రెడ్డి, మూర్తి, పద్మిని ప్రియదర్శిని, సత్యనారాయణ, సాంబయ్య, చక్రపాణి, శంకర్ చారి, రామకృష్ణ, రవి కృష్ణ, శ్రీనివాసు, సుధీర్, చిరంజీవి, రాజేష్, నరేంద్ర రెడ్డి, కామినేని వాసు, వంశీ, రత్నాచారి, శశి, సతీష్, ప్రవీణ్, సీనియర్ సిటిజన్స్ గోపీనాథ్, సుబ్బారాయుడు, బాబు, రమణ, నాయుడు, సుబ్బ రెడ్డి, మురళి, రాజు, బాలమురళి, నవీన్, రాజేశ్వరి, పద్మతో పాటు పలువురు నాయకులు, భక్తులు, స్థానిక నివాసితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## పార్టీలో పని చేసిన కార్యకర్తలు చనిపోయిన పట్టించుకునే నాధుడే కరువు

### గంగ్యాడా బిజెపి కార్యకర్త చనిపోయిన పట్టించుకోని పెద్ద నాయకులు

### శివకృష్ణ కుటుంబానికి ఆసరాగా లేని బిజెపి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

గంగ్యాడ గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ కార్యకర్త ఇటీవల ప్రమాదంలో మృతిచెందగా, అతని కుటుంబాన్ని పార్టీ అధిష్టానం ఇప్పటివరకు పరామర్శించకపోవడం పై స్థానిక నాయకులు,కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.నవాబ్ పేట్ మండలం గంగ్యాడ గ్రామానికి చేసిన శివకృష్ణ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన కార్యకర్త. ఆయన ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించినప్పటికీ, కనీసం సంతాపం తెలిపేందుకు గానీ, కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు గానీ బీజేపీ పార్టీ పెద్దలు ముందుకు రాకపోవడం పట్ల పలువురు విమర్శలు చేస్తున్నారు.మృతుడి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో ఉన్న ఈ సమయంలో పార్టీ నాయకత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల సమయంలో కార్యకర్తల సేవలను వినియోగించుకునే నాయకులు, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మాత్రం వారిని విస్మరించడం సరైన విధానం కాదని విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి,అవసరమైన సహాయ సహకారాలు అందించాలని స్థానిక కార్యకర్తలు, ప్రజలు కోరుతున్నారు.

కార్యకర్త చనిపోయినా పట్టించుకోని నాయకుడు చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



## కార్యాలయ ఆవరణలో ఖాళీ సీసాల పై విచారణ జరపాలని మండల ప్రజల డిమాండ్

### మండల విద్యుత్ ఆవరణంలో మద్యం సీసాల మజాకా

### మద్యం సీసాలతో దర్శనమిస్తున్న ప్రభుత్వ విద్యుత్ కార్యాలయం ఆవరణం

### నవాబుపేట్ మండలంలో అధికారుల పర్యవేక్షణ ఎక్కడ

### విద్యుత్ కార్యాలయ గౌరవానికి మచ్చగా మద్యం సీసాలు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలు అందించేందుకు నిర్మించిన ప్రజా ప్రయోజన కేంద్రాలు.అలాంటి పవిత్రమైన ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టవిరుద్ధమే కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం.కానీ దీనికీ విరుద్ధంగా వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల కేంద్రంలో గల విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో ఖాళీ మద్యం సీసాలతో దర్శనమిస్తోంది.కార్యాలయ ప్రాంగణంలో అక్కడక్కడా ఖాళీ మద్యం సీసాలు పడి ఉండటాన్ని కార్యాలయానికి వచ్చిన ప్రజలు గమనించి అధికారులు విధులు నిర్వహిస్తున్నారా లేదా మద్యం త్రాగుతున్నారా అని విమర్శలు చేస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యాలయ ఆవరణలో మద్యం సేవించిన వారెవరు,సీసాలు అక్కడికి ఎలా చేరాయి అనే విషయాలపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





## ఘనంగా వాలా హరీష్ రావు జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాలా హరీష్ రావు జన్మదిన వేడుకలు సోమ వారం రోజు వైశాలినగర్ లో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి అభిమానుల కోలాహలం తో ప్రారంభమైన సంబరాలు అంబరాన్ని అంటాయి. పూలమాలలు వేసి బొకేలు అందిస్తూ శాలువా లతో సత్కరించి ఆయనకి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , మాజీ కార్పొరేటర్ రంగా రావు, గోప రాజు శ్రీనివాస్ రావు,సంగారెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, తిరుమలేశ్, బాబుమోహన్ మల్లేష్, దీప్తి రాజు, బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, ధాత్రి నాథ్ గౌడ్, శ్రీనివాస్, బండి రామకృష్ణ గౌడ్, గణేష్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ అనిల్ రెడ్డి, యాదయ్య, శేఖర్ యాదవ్ తదితరుల తో పాటు నియోజక వర్గం ప్రముఖులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఆదిభట్ల శ్రీ చైతన్య పాఠశాలలో హరితోదయం

**హైదరాబాద్ నీలగిరి వార్త (జూలై20):**

స్థానిక శ్రీ చైతన్య ఆదిభట్ల పాఠశాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా హరితోదయం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారని దిల్సుఖ్నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ.జి.ఎం మన్నే వెంకట్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిభట్ల జి.హెచ్.ఎం.సి అసిస్టెంట్ కమిషనర్ రమేష్ మాట్లాడుతు ప్రస్తుత వాతావరణం మార్పులు పెరుగుతున్న కాలుష్యం తగ్గిపోతున్న నేటి వనరులు వంటి సవాలను అధిగమించాలంటే ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించవచ్చునని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ మాట్లాడుతు ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని విద్యార్థులకు అవగాహనను కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా దిల్సుఖ్నగర్ ఏ.జీ.ఎం వెంకట్ రెడ్డి ఆర్.ఐ రవీందర్ రెడ్డి కోఆర్డినేటర్స్ పుల్లారావు, రవి. ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్. వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, వాహిని. ఏ ఓ లు వెంకటేశం ఇస్మాయిల్ డీన్స్ మహిపాల్ రెడ్డి, సాయికుమార్. ఇన్చార్జెలు రమేష్ శ్రవంత్ రెడ్డి, ఉపేందర్. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.








# జీ.యస్. రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం సజ్జల రామకృష్ణా రెడ్డి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు జి.యస్. రావు చిత్రపటానికి వైఎస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.యస్. రావు కుమారుడు , నిడదవోలు మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడి వారి కుటుంబ సభ్యులనుని వారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సజ్జల రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, రాజకీయ రంగంలో జి.యస్. రావు అందించిన సేవలను, ఆయన అనుసరించిన విలువలతో కూడిన రాజకీయ మార్గాన్ని స్మరించుకున్నారు. ప్రజాక్షేత్రంలో ఆయన చేసిన పోరాటాలు, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం పనిచేసిన జి.యస్. రావు ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, శైలజానాథ్, జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, రాజమండ్రి పార్లమెంటు మాజీ ఎంపీ మార్గాని భరత్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, రాజమండ్రి పార్లమెంట్ సమన్వయకర్త డాక్టర్ గూడూరి శ్రీనివాస్, గోపాలపురం మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు , పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు తోట రామకృష్ణ తదితర ముఖ్య వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.





# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో బంగారు పల్లకోత్సవం...

**మంత్రాలయం, జూలై 20 నీలగిరి వార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో సోమవారం శ్రీ మఠం దివాన్ సుజయీంద్ర ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్, రాఘవేంద్ర ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా రమణీయంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహామూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం పీఆర్వో పురాణిక్ అనంత,శ్రీ మఠం సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్

**గుంతకల్లు, జూలై 20 నీలగిరి వార్త**

అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి చెందిన అరుగోలు కర్ణ కుమార్ వివాహ వేడుకలకు సోమవారం రోజున అత్యంత వైభవంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా వివాహ వేడుకలు జరిగాయి.ఈ వివాహ శుభకార్యానికి ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ మా మేనమామ కుటుంబంలో జరుగుతున్న ఈ శుభవివాహ వేడుక మా కుటుంబానికి ఆనందదాయకం, గర్వకారణమనీ నూతన దంపతులు చిలకా గోరింక లాగా జీవితాంతం సుఖ సంతోషాలతో ఐశ్వర్యంతో జీవించాలని ఆ భగవంతుడిని మనసారా ప్రార్థిస్తున్నానని కుటుంబ బంధాలు మరింత బలపడేలా ఇలాంటి శుభకార్యాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. వివాహ వేడుకలు ఆత్మీయ వాతావరణంలో, సాంప్రదాయబద్ధంగా, ఎంతో వైభవంగా జరిగాయి. బంధువులు, స్నేహితులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.



# మాజీ పీసీసీ అధ్యక్షుడు జి.యస్. రావు సేవలు చిరస్మరణీయం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ జి.యస్. రావు కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి బిజెపి నాయకులు. జి.యస్. రావు చిత్రపటానికి ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా బిజెపిఅధ్యక్షుడు పిక్కినాగేంద్ర, బోడపాటి ముత్యాలరావు మండల పార్టీ అధ్యక్షులు ఇందుకుల రామకృష్ణ, బాధరాల ఉమామహేశ్వరరావు తదితర బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.యస్. రావు కుమారుడు, నిడదవోలు మాజీ శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడుని, వారి కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో జి.యస్. రావు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలపై పోరాడిన గొప్ప నాయకుడని గుర్తుచేశారు. ఆయన రాజకీయ జీవితం ఎంతో ఆదర్శప్రాయమని, ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజా నాయకుడిగా ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సింగరేణి మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారంకై ఐఎన్టీయుసీ సమావేశం.







మైనింగ్ స్టాఫ్ సమస్యలపై సమగ్ర చర్చ.

డా. బి. జనక్ ప్రసాద్.

**నీలగిరి వార్త :**

సింగరేణి వ్యాప్తంగా మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జయశంకర్ భూపాలపల్లి పైలట్ కాలనీ కమ్యూనిటీ హాల్లో మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ చక్రపాణి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టీ యు సీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ మాట్లాడుతూ...సింగరేణి మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం వివిధ ఏరియాల నుంచి వచ్చిన మైనింగ్ స్టాఫ్ ప్రతినిధులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అన్ని సమస్యలను పరిశీలించిన అనంతరం, వాటిపై సింగోణి యాజమాన్యంతో త్వరలోనే ప్రత్యేక సమావేశం నిర్వహించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డా. జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. మైనింగ్ స్టాఫ్ హక్కుల పరిరక్షణకు, వారి న్యాయమైన డిమాండ్ల సాధనకు ఐ ఎన్ టీ యు సీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్లు సదానందం,కొత్త సత్యనారాయణ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శేషారత్నం, రఘుపతి రెడ్డి, సెంట్రల్ నాయకులు జోగ బుచ్చయ్య, సమ్మిరెడ్డి, మాలారెడ్డి, తిరుపతి రాజు, వివిధ ఏరియాల మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీలు, ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మైనింగ్ స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్ (SIR)కార్యక్రమంపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాలి

## కోనరావుపేట మండలంలో పోలింగ్ బూత్ ఏజెంట్లకు, సభ్యులకు ప్రత్యేక సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కపేట, ధర్మారం, కొలనూర్, మర్తన్నపేట, రామన్నపేట, గొల్లపల్లి గ్రామాలలో గల పోలింగ్ బూత్ ఏజెంట్లకు సభ్యులకు సోమవారం ా×= కార్యక్రమం పై ప్రత్యేక సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ చల్మెడ లక్ష్మీనరసింహారావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా గురించి బూత్ లెవెల్ ఏజెంట్లకు తప్పనిసరిగా అవగాహన ఉండాలని, SIR కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండి అర్హులందరికీ ఓటు కల్పించేలా బూత్ లెవల్ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని వారికి సూచించారు. సమావేశంలో మండల సీనియర్ నాయకులు, మండల సర్పంచులు, కార్యకర్తలు, బూత్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దాసరి ఉష జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త**

పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ నాయకు రాలు దాసరి ఉష జన్మదినా న్ని పురస్కరించుకుని, జిల్లా కేంద్రంలో ఆమె అభిమాను లు, బీఆర్ ఎస్ కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు జండా చౌరస్తా వద్ద జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.సేవా కార్యక్రమాల్లో భాగంగా, దాసరి ఉష ఆధ్వర్యంలో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫిట్ అండ్ ఫ్యూచర్ క్లబ్ సభ్యులు, స్వేరోస్, దాసరి ఉష అభిమానులు పాల్గొని, సుమారు 30 మంది యువకులు ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం ఆనవాయితీగా వస్తోంద,ని,రక్తదానం ప్రాణాలను కాపాడటమే కాకుండా,దాతల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంద ని పేర్కొన్నారు. అదే సమయంలో, నియోజక వర్గంలోని రైతుల దుస్థితిపై ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా రక్తాన్ని పొలాల్లో నాట్లు వేసుకో వడానికి ఉపయోగిం చుకుంటామని అనడం విచారకరమని, ప్రస్తుతం పెద్దపల్లిలో సాగునీరు లేక రైతులు వరినాట్లు వేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆమె మండిపడ్డారు.వెంటనే కన్నపల్లి పంప్ హౌస్ నుంచి బాహుబలి మోటార్లను ఆన్ చేసి,అన్నారం,సుందిళ్ల బ్యారేజీలు, ఎల్ఎండి చెరువులను నింపాలని, తద్వారా రైతులకు సాగునీరు అందించాలని దాసరి ఉష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, మహిళా అధ్యక్షురాలు సిరవేణి స్వప్న,మీడియా ఇంచార్జ్ ఎండి. మాలిక్ తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకు లు





# శ్రీ భద్రకాళి దేవాలయంలో శాఖంబరి నవరాత్రుల్లో భాగంగా

**ఆరోవ రోజు విప్ర చిత్తా, మహావజ్రేశ్వరి రూపాల్లో అలంకరణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు అరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "విప్రచిత్తా"లి నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని''మహావజ్రేశ్వరి''గాను అంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఎంతో పుణ్యం చేసుకుంటే వచ్చింది ఈ మనుష్య జన్మ పరోపకారార్థమిదం శరీరం అని శాస్త్రం చెబుతోంది. పరులకు ఉపకారం చేయాలంటే మన దగ్గర జ్ఞానం, ఐశ్వర్యం, అధికారం లేదా వృత్తి నైపుణ్యం ఈ నాలుగింటిలో ఏదోకటి ప్రధానంగా కలిగియుండాలి. ఈ నాలుగు కూడా నిరంతర సాధన కఠోర పరిశ్రమ చేస్తేనే గాని సమకూరవు, ప్రారబ్ధవశమున అసురీ శక్తులు జీవుడిలో అలసత్వం బద్ధకం రూపంలో ప్రవేశించి సాధనా మార్గం నుండి ప్రక్కకు తప్పించి ఆతతాయిగా మార్చి మానవ జీవితాన్ని వ్యర్ధపరుస్తాయి. మానవ జన్మ సార్థకం కావాలంటే సాధనా సంపత్తి కావాలి. జీవుడు సాధనలో నిమఘ్నం కావాలంటే ఈ అసురీ శక్తులు దూరం కావాలి. అందుకు జగన్మాత అనుగ్రహం కావాలి. విప్రచిత్తా అమ్మవారు బ్రాహ్మణుల బుద్ధియందు ప్రవేశించి బ్రాహ్మణులు వేదోక్త తత్త్వజ్ఞానంతో కూడిన వేదవిహిత కర్మలను ఆచరించే విధంగా చేసి తద్వారా అగ్నిష్టోమాది శ్రోతయాగాలు జరుపుచూ తద్వారా సకల జనులు తరించే విధంగా చేస్తుంది. అట్లాగే మహావజ్రేశ్వరీ మాత సాధకుడి సంకల్పాలను వజ్రసంకల్పంగా ధృఢతరం చేసి మనిషిని సాధనలో కృతకృత్యుణ్ణి చేసి అశ్మోద్ధరణ జరుపుతుంది. అపుడు జీవుడు తాను తరిస్తూ పదిమందిని తరింపజేస్తాడు. ఈ విధంగా లోకకళ్యాణం జరుగుతుంది. జగన్మాత ఆరాధన వల్ల అని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారి దర్శనమునకు భక్తులు సాంప్రదాయమైన దుస్తులతో రావాలని మరియు దేవాలయము, దేవాలయ ప్రాంగణంలో యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ వీడియోలు వీల్స్ చేయుట నిషేధించుట జరిగిందని అందుకు భక్తులు సహకరించాలని శ్రీమతి రామాల సునీత కోరారు.





# ఈనెల 25వ తేదీన హైదరాబాదులో జరుగు అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయండి

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నాగన్న సంతాప సభ ను జయప్రదం చేయాలని ఈరోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల నాయకులు పోస్టర్ ను ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు మాట్లాడుతూ కామ్రేడ్ నాగన్న సంతాప సభ ఈనెల 25వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి వేణు అధ్యక్షత వహిస్తారని ప్రముఖ కవి సతీష్ చందర్ సినీ నటులు ఆర్. నారాయణమూర్తి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య రాష్ట్ర అధికార ప్రతినిధి జె.వి చలపతిరావు నాయకులు ఆవునూరి మధు ప్రొఫెసర్ వినయ్ బాబు తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో తమిళనాడు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ విప్లవ సాంస్కృతిక సంఘాల కళా ప్రదర్శనలు ఉంటాయన్నారు. సభను జయప్రదం చేయాలని సాంస్కృతిక మరియు ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలను ఆయన కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి బన్ననర్సింగ్గం పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంద్రతి హరిబాబు పి డి ఎస్ యు వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ లతో పాటు మన్నే కరుణాకర్ బండి వెంకటేశ్వర్లు చంద్రమౌళి ఇనుముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయంలో జరిగే బోనాల జాతరకు

**మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన.**

**ఆలయ చైర్మన్ మరుపల్ల రవి, ధర్మకర్తలు.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

కురుమల ఇలవేల్పైన ఉర్సు శ్రీ బీరన్న స్వామి దేవాలయం పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి దేవాదాయ శాఖ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు తాను మంజూరు చేశానని త్వరలోనే కార్యరూపం దాల్చుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ అటవీ పర్యావరణ శాఖమంత్రి కొండ సురేఖ గారు అన్నారు తొలి ఏకాదశి మహా పర్వదినం నజరుగు శ్రీ బీ రన్న స్వామి బోనాల జాతర ఉత్సవాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయిస్తానని జాతరకు అన్ని విధాల పనులు చేపట్టుటకు అధికారులను ఆదేశిస్తానని మంత్రి సురేఖ అన్నారు. ఉర్సు శ్రీ బీరన్న స్వామి చైర్మన్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో దేవా దాయ శాఖ మంత్రి కొండ సురేఖ కు పూల మొక్కను ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈనెల 25వ తారీఖున బీ రన్న బోనాల జాతర అతి వైభవముగా జరుగుతుందని ఇట్టి జాతరకు వేలాది మంది భక్తులు పాల్గొంటారని 150 మంది మహిళలు బోనాలతో ఉర్సు నుండిబయలుదేరి దేవాలయమునకు చేరుకుంటారని అందులకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని చైర్మన్ మరుపల్ల రవి తెలియపరిచినారు ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో ధర్మకర్తలు మిర్యాల కుమారస్వామి మండల ప్రమీల గౌడ కోటేశ్వర్ మరుపల్ల గౌతం కొలుపుల కోటేశ్వర్ లు ఉన్నారు.



# కాకతీయ విశ్వవిద్యాలయానికి కేంద్రం నుంచి అందుతున్న ఆర్థిక, విద్యా, పరిశోధనా నిధుల వివరాలపై

**పార్లమెంట్ ప్రశ్నించిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



కాకతీయ విశ్వవిద్యాలయం, దాని అనుబంధ కళాశాలలకు గత మూడేళ్లలో కేంద్రం అందించిన ఆర్థిక, విద్యా, పరిశోధన సహాయంపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కడియం కావ్య వివరాలు కోరారు. అలాగే పరిశోధన, మౌలిక వసతులు, అధ్యాపకుల అభివృద్ధి కోసం మంజూరైన, విడుదలైన, వినియోగించిన నిధుల వివరాలను వెల్లడించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈమేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా కాకతీయ యూనివర్సిటీకి రూసా 2.0 పథకం కింద రూ.50 కోట్ల నిధులను ఆమోదించినట్లు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా. సుకాంత మజుందార్ తెలిపారు. రిసెర్చ్ ఇన్నోవేషన్ అండ్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్' విభాగంలో ఈ నిధులు మంజూరయ్యాయని, పరిశోధనా కేంద్రాలు, ఇన్నోవేషన్ హబ్‌లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఉపాధి కల్పనకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధికి వీటిని వినియోగించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన తాజా నివేదిక ప్రకారం ఇప్పటికే రూ.28.56 కోట్లు విడుదలైనట్లు తెలిపింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, కాకతీయ యూనివర్సిటీ తెలంగాణలో కీలక విద్యా సంస్థ అని, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించాలంటే కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించాలని అన్నారు. నిధుల విడుదలతోనే బాధ్యత ముగిసిపోదని, వాటిని సకాలంలో పూర్తిగా వినియోగించి పరిశోధన, మౌలిక వసతులు, అధ్యాపకుల సామర్థ్యాల పెంపుకు ఉపయోగించాల్సిన అవసరం ఉందన్నారు. కాకతీయ యూనివర్సిటీకి మరింత కేంద్ర సహకారం అందేలా తన ప్రయత్నాలు కొనసాగిస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను కాపాడుకోవాలి

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ మంత్రి కొండా సురేఖ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ఆదేశాల మేరకు 13 డివిజన్ రా.దీ.నగర్ లోని ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం కొనసాగుతున్న తీరును కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ మరియు వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ పర్యవేక్షించారు. అనంతరం వీరు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం వ్యవస్థ లో ఓటు హక్కు ఎంతో విలువైనది. దీనిని కాపాడుకోవడం ప్రతిఒక్కరి భాధ్యత. భారత ఎన్నికల సంఘశీ ప్రవేశపెట్టిన "ప్రతేక ఓటరు సమగ్ర సవరణ" కార్యక్రమంలో అందరూ పాల్గొని తమ ఓటు కోల్పోకుండా ఏనుమరేషన్ ఫారాలు వ్రాసి ఇవ్వాలని. కొత్తగా ఓటు హక్కు పొందేవారు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, పేర్లు మార్చుకోనుటకు, చిరునామా మార్చుకొనుటకు, తప్పులు సవరించుకొనుటకు అవకాశం ఉందని. డివిజన్ లోని ప్రతిఒక్క కాంగ్రెస్ బూత్ ఏజెంట్లు నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొని బి. ఎల్.ఓ లకు సహకరించాలని ఓటర్ల నుండి ఎనుమరేషన్ ఫారాలు తప్పకుండా సమర్పించే విధంగా చూసుకోవాలని అని అన్నారు. వీరి వెంట మాజీ కార్పొరేటర్ సురేష్ జోషి, 13 డివిజన్ పోలింగ్ బూత్స్ ఇంచార్జి జన్ను అనిల్ కుమార్, బూత్ ఏజెంట్ సామల భాస్కర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కుమ్మరి పూర్ణ, ఎజాజ్, జన్ను నూతన్ బాబు మరియు బి.ఎల్.ఓ లు ఆర్.జ్యోతి, అన్నపూర్ణ, బోట్ల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# యం.జి.యం ను సందర్శించిన వరంగల్ సిపి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ సోమవారం వరంగల్ యం.జి.యం హాస్పటల్ ను సందర్శించారు. ఈ రోజు ఉదయం యం.జి. యంకు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ అవుట్ పోస్ట్ సందర్శించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఇక్కడికి వచ్చే మెడికో లీగల్ కేసులకు సంబంధించి ఏవిధమైన చర్యలు చేపడుతున్నారు. వీటికి సంబందించి వివరాలను నమోదు చేసే రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువతకు చికిత్స అందిస్తున్న డి అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతను సాధరణ స్థితికి తీసుకవచ్చేందు.. వైద్యులు అందిస్తున్న చికిత్స విధానాన్ని వైద్యులు పోలీస్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా యం.జి.యం పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ హాస్పటల్ కు సంబందించి ప్రధాన మార్గంతో పాటు, వాహన పార్కింగ్ ప్రదేశాలు, ముఖ్యమైన స్థలాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై సంబందించిన అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు, యం.జి.యం లో పార్కింగ్ ఏర్పాట్లు, హాస్పిటల్ సంబందించి ప్రధాన మార్గం నుండి హాస్పటల్ కు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హాస్పటల్ ప్రధాన ద్వారంలో ఆటోలను నిలపకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిపి ట్రాఫిక్ అధికారులకు పలు సూచనలు



చేశారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,యం.జి.యం సూపరింటెండెంట్ రాంకుమార్ రెడ్డి, ఆర్.యం. ఓ, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సదయ్య, సత్యనారాయణ,ప్రశాంత్ రెడ్డి ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, రాఘవేందర్ తో పాటు ఆర్.ఎస్.ఐలు పూర్ణ చందర్ రెడ్డి,

# 40వ డివిజన్ సమస్యలను గ్రీవెన్స్ సెల్లో కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన

**మాజీ కార్పొరేటర్ మరు పల్ల రవి.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

40 డివిజన్లో అనేక అభివృద్ధి పనులు నిలిచిపోవడం వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే పనులు చేపట్టడం కొరకు చొరవ చూపాలని వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ వెంకన్న కి 40వడివిజన్ మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం ఇచ్చినారు 40వ డివిజన్లోని ఉర్సు హిందూ స్మశాన వాటిక చాలా అధ్వానంగా ఉందని శవాలను దహనం చేయాలంటే స్మశాన వాటిక అంతయు మురుగునీటితో నిండి ఉందని ఎవరైనా మరణించినచో దహనం చేయాలంటే స్మశాన వాటిక ముందు రోడ్డుపై దహనం చేస్తున్నారని ఇట్టి స్మశాన వాటికకు కౌన్సిల్ ద్వారా 70 లక్షల నిధులు మంజూరు అయినాయని కమిషనర్ కు మరుపల్ల రవి తెలిపినారు స్మశాన వాటికకు దగ్గర్లో ఉన్న బాక్స్ డ్రైన్ మధ్యలోనే నిర్మాణం నిలిచిపోయినందున మురుగునీరు స్మశానవాటికలోకి వస్తుందని బాక్స్ డ్రైన్ పూర్తి కావడానికి ఒక కోటి రూపాయలు నిధులు మంజూరు అయిందని టౌన్ ప్లానింగ్ అధికారులు మార్కింగ్ ఇవ్వని కారణంగా కాంట్రాక్టర్ పనులు చేయలేకపోతున్నారన్నారు ఉర్సు బైపాస్ రోడ్డు నుండి కుమ్మరి వాడ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు స్టాంప్ డ్యూటీ నిధులు మంజూరైనాయని కాంట్రాక్టర్ ఇంకా పనులు మొదలు పెట్టలేదనీ విల్లాస్ ముందు ఒకకోటి పది లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు వంకరగా ఉందని అసలు ఆ రోడ్డు వెడల్పు ఎంతో ఎవరు చెప్పలేకపోతున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులు రోడ్డుకు మార్కింగ్



ఇవ్వకుండానే కాంట్రాక్టర్ పనులు చేపట్టినారని వర్షం పడినప్పుడు వచ్చు వరద నీరు వెళ్ళు దారిలో విల్లాస్ లు బిల్డర్స్ కట్టుతున్నారని వర్షం పడినప్పుడు వరద నీరు ఎలా వెళ్తుందో తెలియడం లేదని కమిషనర్ కు మాజీ కార్పొరేటర్ మరుపల్ల రవి తెలియపరిచినారు వినతి పత్రంపై కమిషనర్ స్పందించి మూడు నాలుగు రోజులలో అధికారులతో కలిసి పరిశీలిస్తానని తెలిపినారు వినతి పత్రం ఇచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పోలేపాక రాజన్ బాబు శెట్టి మోహన్ చీర రమేష్ గౌడ కోటేశ్వర్ లు ఉన్నారు.

# ద్వారక లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులుగా పాడిచెట్టి విష్ణువర్ధన్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారక ఉపాధ్యక్షులుగా డాక్టర్ పాడిచెట్టి విష్ణువర్ధన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల లయన్స్ ఇంటర్నేషనల్ హనుమకొండ లయన్స్ క్లబ్ కు అనుబంధంగా కొత్తగా ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారక నూతన శాఖ పదాధికారుల బాధ్యతల స్వీకార కార్యక్రమం హనుమకొండ శాయంపేటలోని లయన్స్ క్లబ్ హాల్ లో ఘనంగా జరిగింది. హాజరైన సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకొని వారిచే లయన్ డిజి డాక్టర్ నరహరి సుధాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ద్వారక క్లబ్ కు ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. లయన్ డిజి డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ద్వారక శాఖను అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. సహకారం అందించిన లయన్ డాక్టర్ వలబోజు మోహన్ రావు,విస్తరణ చైర్మన్ లయన్ చల్లా రఘునాథ రెడ్డి,లయన్ ప్రవీణ్,లయన్ ప్రకాష్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్ విష్ణువర్ధన్ ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారక లయన్ క్లబ్ అధ్యక్షులు లయన్ గద్రెపల్లి మణికంఠ, కార్యదర్శి లయన్ చిరగోని అభిలాష్, కోశాధికారి లయన్ మంతెన నిఖిల్ తో పాటు పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ కుంకుమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించిన

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వరాలయంలో వారాహి దేవి నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన సామూహిక శ్రీ అనఘాష్టమి వ్రతం కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అంతకముందు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.



## ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి సెంట్రల్ వర్సిటీలో సీటు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బి.ఏ. పూర్తిచేసిన విద్యార్థి చెరుకుల రాజేష్ పాండిచ్చేరి సెంట్రల్ విశ్వవిద్యాలయంలో ఎం.ఏ. అర్థశాస్త్రం కోర్సులో ప్రవేశం పొందినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం రాజేష్‌ను ఆమె అభినందించి, ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రెహమాన్, అర్థశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ శ్రీధర్ కుమార్ లోతు, డాక్టర్ శేషు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నవీన్, డాక్టర్ రవీందర్‌తో పాటు సామాజిక శాస్త్రాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాల జర్నలిజం పాఠ్య ప్రణాళిక ఆమోదం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) బి.ఏ. జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బి.ఓ.ఎస్.) సమావేశం సోమవారం జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రూపొందించిన బి.ఏ. జర్నలిజం మూడవ, నాలుగవ సెమిస్టర్ల పాఠ్య ప్రణాళికపై సభ్యులు సమగ్రంగా చర్చించారు. విద్యార్థులకు సమకాలీన జర్నలిజం, ప్రసార మాధ్యమాలు, డిజిటల్ మీడియా, సమాచార సాంకేతికతకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించే విధంగా రూపొందించిన పాఠ్య ప్రణాళికను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ సతీష్, తెలంగాణ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ అధ్యాపకులు డాక్టర్ సత్య, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ అధ్యాపకులు డాక్టర్ యాదగిరి తమ ఆమోదం చెర ధ్వని ద్వారా బాహ్య నిపుణులుగా హాజరై తమ



సూచనలు, సలహాలను అందించారు. అలాగే జర్నలిజం ప్రతినిధిగా పి. శివకుమార్, కళాశాల పూర్వ విద్యార్థుల ప్రతినిధిగా పుల్ల సుధాకర్ పాల్గొని పాఠ్య ప్రణాళిక రూపకల్పనకు విలువైన సూచనలు చేశారు.ఈ సమావేశంలో హరికుమార్, పుల్ల రమేష్ మాధవి ఐలేష్, పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారం లో జాప్యాన్ని సహించేది లేదు

బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

వివిధ విభాగాలకు చెందిన 128 ఫిర్యాదుల స్వీకరణ..

గ్రీవెన్స్ ఫిర్యాదుల నిర్లక్ష్యం పట్ల అసహనం వ్యక్తం చేసిన కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారం లో జాప్యాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులను హెచ్చరించారు.

సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ స్థానిక అంశాల సమస్యల పరిష్కారం కోసం నగర ప్రజలు అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా పన్నుల, శానిటేషన్, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, డి ఆర్ ఎఫ్ విభాగాల గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కార తీరును కమిషనర్ సమీక్షించి మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో ఆశించిన పురోగతి లేదని ప్రతి వారం స్వీకరించిన ఫిర్యాదులు ఖచ్చితం గా పరిష్కారం కావాలని,ఫిర్యాదులు పెండింగ్ లో ఉంటే సహించేది లేదని ఫిర్యాదు తీరును బట్టి అధికారులు ప్రజా క్షేత్రం లో పరిశీలించి వాస్తవాల నిర్ధారణ ఆధారం గా పరిష్కారం చూపాలని ఆయా విభాగాల లాగిన్ లలో ఫిర్యాదులు పేరుకుపోకుండా వెంటనే పరిష్కారం చూపాలని, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, శానిటరీ సూపర్ వైజర్ లకు శానిటేషన్ అంశాల పురోగతి పై ఇటీవల సూచనలు చేయడం జరిగిందని వాటిని తూ.చా తప్పకుండా పాటించి శానిటేషన్ నిర్వహణ పై సమగ్ర అవగాహన ఏర్పరచుకొని అదే తీరు ను నిరంతరం కొనసాగించాలని కమిషనర్ సూచించారు.

స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా

1. టౌన్ ప్లానింగ్......58
2. ఇంజనీరింగ్........38
3. రెవిన్యూ...........13
4. హెల్త్ & శానిటేషన్....09
5. నీటి సరఫరా.....09
6. హార్టికల్చర్.......01

.........................

మొత్తం = 128

.........................



ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ రాజ్ కుమార్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సి పి రవీందర్ రాడేకర్ పన్నుల అధికారి రామకృష్ణ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య సెక్రటరీ అనిల్ బాబు హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో ఘనంగా జగన్నాదుడి రథయాత్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఓరుగల్లు మహా నగరంలో శ్రీ జగన్నాథుడి రథయాత్ర అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా కొనసాగింది. వేలాదిమంది భక్తుల హర్షద్వానాల మధ్య హరే రామ హరే కృష్ణ నామస్మరణతో, అధ్యంతం భక్తి పారవశ్యంతో సాగిన శ్రీ జగన్నాథుడి రథయాత్రను కనులారా చూడడానికి దారి పొడవున వేలాది మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు. ప్రతి ఏడాది ఒకరోజు ప్రజల వద్దకే భగవంతుడు వచ్చి దర్శన భాగ్యం కలిగించడం ఈ జగన్నాథుడి రథయాత్ర ప్రత్యేకమని, వరంగల్ నగరంలో గత 20 సంవత్సరాలుగా ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఈ రథయాత్ర వేడుకలు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు తెలిపారు. హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ప్రారంభం అయిన రథయాత్ర అశోక జంక్షన్, హన్మకొండ చౌరస్తా, ములుగురోడ్, ఎంజీఎం సర్కిల్, తిరిగి వెంకటేశ్వరా గార్డెన్ కు చేరుకుంది. రథం వచ్చే దారి పొడువున మహిళలు రంగవల్లులతో ముగ్గులు వేసి రోడపైన అలంకరణ చేసారు. అనంతరం వెంకటేశ్వరా గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో వేలాది మంది భక్తుల నడుమ సాంస్కృతిక కార్యక్రమాలు,HG సీతారాం ప్రభుజీ, HG నితాయి మాధవ ప్రభుజీ, HG ఎదురాజ్ ప్రభుజీ, HG సచినందన హరి ప్రభుజీ ముఖ్య అతిధుల ప్రసంగాలు జరిగాయి. అనంతరం భక్తులకు భోజనాలు వితరణ చేసారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ కమిటీ సభ్యులు షడ్భుగ గౌరంగదాస్, హరికృష్ణనంద ప్రభు, మురలీవదన ప్రభు, ధర్మేంద్ర దాస్ ప్రభు, మురళీ కృష్ణ, తదితరాలు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఆర్ తోట శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో గోరింటాకు పండుగ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం మహిళా భక్తులు అందరూ ఆషాఢ మాస సందర్భంగా గోరింటాకు పండుగను మన దేవాలయంలో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో 32 డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లం పద్మ గారు మాట్లాడుతూ గోరింటాకు విశిష్టత గురించి మహిళలుకు చెబుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా గోరింటాకు పండుగను నిర్వహించుకోవాలని మహిళలకు చెప్పారు.ఈ కార్యక్రమంలో

డివిజన్ లో మహిళాలు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా

సోమ వేణుగోపాల్ ఘన ప్రమాణ స్వీకారం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ హంటర్ రోడ్‌లోని పీఆర్ఆర్ వేడుకల మందిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ 38వ అధ్యక్షుడిగా సోమ వేణుగోపాల్, కార్యదర్శిగా నాయిని అనిల్ కుమార్, కోశాధికారిగా జూలూరి కృష్ణమూర్తి ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు.అధ్యక్షులు మాట్లాడుతూ సంవత్సర కాలానికి నా వంతుగా పూర్తి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా దాత నాయిని ఫౌండేషన్ చైర్మన్ నాయిని అనిల్ కుమార్ ఐదు కుట్టు మిషన్లు, ఇచ్చినారు అలాగే ప్రభుత్వ పాఠశాలకు ఐదు సీలింగ్ ఫ్యాన్లు, మొలుగు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రెండు బీరువాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాబోయే రోటరీ గవర్నర్ వీ హరిహర ప్రసాద్, డా. జ శరత్ బాబు హాజరై ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా సేవా కార్యక్రమాల్లో రోటరీ సంస్థ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. రోటరీ సభ్యులు తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజ సేవకు వెచ్చిస్తూ పేదలకు కుట్టు మిషన్లు, ప్రభుత్వ పాఠశాలలకు సైకిళ్లు, వాటర్ ప్లాంట్లు, అనాథాశ్రమాలకు మంచాలు, నిత్యావసర వస్తువులు అందిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంలో రోటరీ కీలక పాత్ర పోషిస్తూ విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు ఏజీ పోరండ్ల రత్నాకర్ రావు, మాదూరి గణేష్, భేతి అశోక్ బాబు, తోట సంపత్, శ్రీకర్, వినయ్ ప్రసాద్, కోరే చంద్రమౌళి, పొన్న హరినాథ్, బండారు కుమారస్వామి, మొగిలి చంద్రతో పాటు హనుమకొండ, వరంగల్, నర్సంపేట, మహబూబాబాద్ రోటరీ క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో




పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ కార్పొరేటర్ దంపతులను సన్మానం

పదవి లేకున్నా ప్రజల్లో ఉంటాం.

మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఖిల్లా వరంగల్ 37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ దంపతులను ఖిల్లా వరంగల్ మధ్య కోట మైనారిటీ ప్రజలు పూల దండాలు, శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా మా ఏరియాను ఎవరు పట్టించుకోలేదని కానీ బోగి సువర్ణ సురేష్ దంపతులు మా కాలనీ కీ నూతనంగా సీసీ రోడ్డు వేయించినారణి అన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురలీధర్ రావు సహకారంతో డివిజన్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని. భవిష్యత్తులో పదవి ఉన్న లేకున్నా ప్రజల్లో ఉంటూ పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మైనారిటీలు పర్వీజ్, ఎం అజాజ్, సలీమ్, గౌస్ అక్తర్, సలీమా రియాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు

**డీపీఆర్‌లు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలి**

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కార్యదర్శి డాక్టర్ టీకే శ్రీదేవి సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేయనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (UGD) ప్రాజెక్టు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (Urban Challenge Fund - UCF) ఇతర పట్టణాభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టుకు సంబంధించిన డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (DPR) తయారీ, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేపట్టాల్సిన ప్రక్రియలు, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అంశాలు, తదుపరి కార్యాచరణపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. డాక్టర్ టీకే శ్రీదేవి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి దశకు స్పష్టమైన టైమ్‌లైన్ రూపొందించి, నిర్దేశిత గడువులోగా డీపీఆర్‌లు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించిన ప్రతిపాదనలు, ఇతర అనుబంధ ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డా. టి. వెంకన్న మాట్లాడుతూ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద చేపట్టాల్సిన అన్ని అంశాలు నిర్ణీత కార్యాచరణ ప్రకారం పురోగతిలో ఉన్నాయని తెలిపారు. డీపీఆర్ తయారీతో పాటు ఇతర సాంకేతిక, పరిపాలనా ప్రక్రియలను కూడా నిర్దేశిత గడువులోగా



పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు వేగవంతంగా చేపడుతున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో క్యాంపు కార్యాలయం నుండి కమిషనర్ డా. టి. వెంకన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి కుమార్, సంతోష్ బాబు, సంజయ్ కుమార్, మాధవి లత తదితర అధికారులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన కాంగ్రెస్ నాయకుడు అడప మహేష్ పాడె మోసిన

**వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.**

**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,సోషల్ మీడియా ఇంఛార్జ్ అడప మహేష్ పెట్రోల్ దాడిలో మృతి చెందగా సోమవారం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య ,వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ,వరంగల్, హన్మకొండ డి సి సి ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ తో కలిసి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు.



## ఓరుగల్లులో ఘనంగా జగన్నాదుడి రథయాత్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఓరుగల్లు మహా నగరంలో శ్రీ జగన్నాథుడి రథయాత్ర అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా కొనసాగింది. వేలాదిమంది భక్తుల హర్షద్వానాల మధ్య హరే రామ హరే కృష్ణ నామస్మరణతో, అధ్యంతం భక్తి పారవశ్యంతో సాగిన శ్రీ జగన్నాథుడి రథయాత్రను కనులారా చూడడానికి దారి పొడవున వేలాది మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు. ప్రతి ఏడాది ఒకరోజు ప్రజల వద్దకే భగవంతుడు వచ్చి దర్శన భాగ్యం కలిగించడం ఈ జగన్నాథుడి రథయాత్ర ప్రత్యేకమని, వరంగల్ నగరంలో గత 20 సంవత్సరాలుగా ఇస్కాన్ టెంపుల్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఈ రథయాత్ర వేడుకలు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు తెలిపారు. హన్మకొండ పోలీస్ హెడ్ క్వార్టర్ నుండి ప్రారంభం అయిన రథయాత్ర అశోక జంక్షన్, హన్మకొండ చౌరస్తా, ములుగురోడ్, MGM సర్కిల్, తిరిగి వెంకటేశ్వరా గార్డెన్ కు చేరుకుంది. రథం వచ్చే దారి పొదువున మహిళలు రంగవల్లులతో ముగ్గులు వేసి రోడపైన అలంకరణ చేసారు. అనంతరం వెంకటేశ్వరా గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో వేలాది మంది భక్తుల నడుమ సాంస్కృతిక కార్యక్రమాలు,HG సీతారాం ప్రభుజీ, HG నితాయి మాధవ ప్రభుజీ, HG ఎదురాజ్ ప్రభుజీ, HG సచినందన హరి ప్రభుజీ ముఖ్య అతిధుల ప్రసంగాలు జరిగాయి. అనంతరం భక్తులకు భోజనాలు వితరణ చేసారు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ కమిటీ సభ్యులు షడ్బుగ గౌరంగదాస్, హరికృష్ణనంద ప్రభు, మురళీవదన ప్రభు, ధర్మేంద్ర దాస్ ప్రభు, మురళీ కృష్ణ, తదితరాలు పాల్గొన్నారు.





## ఎస్సీ హాస్టల్స్ సిబ్బందికి అందని వేతనాలు

నీలగిరి వార్త.:

పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ వసతి గృహాల్లో పగలు,రాత్రి వేళల్లో సేవనందిస్తున్న వాచ్‌మెన్లు, పారిశుద్ధ్య సిబ్బందికి చెల్లిం చాల్సిన బిల్లులు గత మూడే ళ్లుగా చెల్లించకుండా నిలిపి వేయడంపై గణ శ్రీ సాయి సర్వీసెస్ అధినేత శ్రీనివాస్ నాగపురి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాగపురి మాట్లాడు తూ 2023-24, 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను నిరంతరం సేవలు అందించిన ఏజెన్సీలకు రావాల్సిన నిధులు రాకపోవడంతో,జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఉప సంచాలకులకు ఎన్నిసార్లు విజ్ఞాపన పత్రాలు సమర్పించి నా అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప బిల్లుల మంజూరుకు ఎలాంటి చొరవ చూపడం లేదని ఆయన కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. పక్కనే ఉన్న కరీంనగర్, మంచిర్యాల జిల్లాల్లో ఇదే శాఖ పరిధిలోని బిల్లులు 2025 జూలై నాటికే పూర్తిగా మంజూరైనప్పటికీ, పెద్దపల్లి జిల్లాలోనే మూడేళ్లు గా బిల్లులు ఆగిపోవడంతో సిబ్బంది తీవ్ర ఆర్థిక ఇబ్బంది లు ఎదుర్కొంటూ కుటుంబాల ను పోషించడం భారంగా మారి కన్నీరుమున్నీరవుతు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పక్క జిల్లాల్లో నిధులు సజావుగా విడుద లవుతున్నప్పుడు ఇక్కడే ఈ తరహా నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించిన శ్రీనివాస్ నాగపురి, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని తక్షణమే పెండింగ్ బిల్లులను పరిశీలించి వాటిని వెంటనే మంజూరు చేసేలా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించాలని కోరినట్లు తెలిపారు.

## నర్సంపేట బీసీ బాలికల హాస్టళ్లలో సీట్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతిపత్రం.**

**వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా నర్సంపేటలో బీసీ బాలికల హాస్టళ్లలో సీట్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ ముదిరాజ్ రెవెన్యూ డివిజన్ అధికారి(ఆర్డీఓ) ఉమారాణి కి బిసి సంఘం నాయకులతో పాటు బిసి విద్యార్థినులతో కలిసి వినతిపత్రం పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరం నుండి వివిధ కోర్సులు చదవడానికి పెద్ద మొత్తంలో విద్యార్థులు నర్సంపేట కళాశాలలో చదువుకోడానికి వస్తున్నారని అన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా నర్సంపేటలో విద్యార్థినిలు ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఫార్మసీ కోర్సుల్లో చదువుకోడానికి రాష్ట్ర వ్యాప్తంగా సుదూర ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తున్నారని దీనికి కారణం వరంగల్ హనుమకొండ తర్వాత నర్సంపేట విద్యా కేంద్రంగా విరాజిల్లుతుండడమే దీనికి నిదర్శనం అని అన్నారు. నర్సంపేట ప్రాంతంలో చదువుకునే పేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్లు ఉంటే తప్ప చదవలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం అన్నారు. కేవలం ప్రభుత్వ హాస్టళ్ల మీదనే ఆధారపడి చదువు కొనసాగించే కుటుంబాలకు చెందిన వారే ఎక్కువ శాతం ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేటలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు చదువుకోడానికి హాస్టళ్లలో తగినన్ని సీట్లు వారికి ఉన్నాయని కానీ ఎక్కువ శాతం ఉన్న బీసీ విద్యార్థులకు అరకొర సీట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. నర్సంపేటలో ఉన్న రెండు బీసీ బాలికల హాస్టళ్లలో బీసీ విద్యార్థినిలకు సీట్లు లేవని చెప్పి వెనక్కి పంపిస్తున్నారని చాలామంది విద్యార్థులు నర్సంపేట ఏరియా కళాశాలలో సీట్లు వచ్చి హాస్టల్స్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ బాలికల హాస్టళ్లలో సీట్లు లేకపోతే ఉన్నత చదువు చదువుకోవాలనే తపన ఉన్న విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపేసే ప్రమాదం పొంచి ఉన్నదని ఇది విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కాబట్టి బీసీ బాలికల హాస్టల్



లో సీట్ల సంఖ్యను పెంచాలని ప్రజావాణి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అవసరమైతే నర్సంపేటలో మరొక బీసీ హాస్టల్ ను మంజూరు చేసి పేద మధ్య తరగతి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం మరొక హాస్టల్ ఏర్పాటు చేసే వరకు బీసీ సంక్షేమ సంఘం సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డ్యాగల శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి బోనగాని రవీందర్, నర్సంపేట పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్ పెరక, బీసీ సంక్షేమ సంఘం నాయకులు కందికొండ సురేష్, బోళ్ల రవీందర్, గుంటుక రాజ్ కుమార్ విద్యార్థినులు బగాయుత్ సిరి, వేమునూరి సాయి సింధుజ, రమ్యశ్రీ, రజిని, ర శ్రీవల్లి, సుల్తానా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన పెద్దపల్లి పాక్స్ నూతన కమిటీ

నీలగిరి వార్త.

పెద్దపల్లి ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం (పాక్స్) నూతనంగా ఎన్నికైన చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్, కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావును మర్యాదపూర్వకం గా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా విప్ విజయరమణారావు చైర్మన్ ముత్యాల నరేష్, డైరెక్టర్లకు అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ సహకార సంఘం ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న అన్ని సేవలు, ప్రభుత్వ పథకాలు, రుణ సదుపాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని సకాలంలో పరిష్కరించేందు కు కృషి చేయాలని, సహకార సంఘాన్ని రైతులకు మరింత ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని విజయ రమణారావు నూతన కమిటీకి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పాక్స్ సిఈఓ మెట్టు మధు, డైరెక్టర్లు నాంసాని సతీష్, ఎనగందుల రవీందర్, పిన్ రెడ్డి సుధాకర్ రెడ్డి, మేకల మల్లేష్, కలవేన సంపత్, జూపల్లి తిరుపతి రావు, ధోనేటి స్వరూప,వేల్పుల శ్రీనివాస్, పూరేళ్ల శంకర్ గౌడ్, భగీరం శ్రీనివాస్, ఈదునూరి ప్రసన్న, మానుపాటి రవి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని విప్ విజయ రమణారావు ఘనంగా సన్మానించారు.



## దేశరాజుపల్లిలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జై భీం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా

నీలగిరి వార్త.

కొత్తపల్లి మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా సోమవారం జై భీం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా. కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లి మున్సిపాలిటీకి చెందిన చెత్త వాహనాలు ప్రతిరోజూ గ్రామంలోని డంపింగ్ యార్డులో చెత్తను వేయడం వల్ల దుర్వాసన, కాలుష్యం ఏర్పడి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు.ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే గ్రామంలో చెత్త డంపింగ్ నిలిపివేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లపెల్లి లచ్చయ్య, ఉపసర్పంచ్ ఎం.డి. హైదర్, వార్డు సభ్యులు, జై భీం యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తూరి అరవింద్, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## తెలంగాణ హై కోర్టు న్యాయవాదికి సన్మానం.

నీలగిరి వార్త.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబటి పల్లి గ్రామానికి చెందిన ముల్కల రాజయ్య యాదవ్ కుమార్తె. రజిత యాదవ్ న్యాయశాస్త్రం లో ఉత్తీర్ణులు అయి హై కోర్టులో న్యాయవాది గా సభ్యత్వం పొందిన సందర్భంగా సోమవారం అఖిలభారత యాదవ సంఘం కాటారం డివిజన్ అధ్యక్షులు ఆత్మకూరి స్వామి యాదవ్ ఆధ్వర్యంలో రజిత యాదవ్ ను ఘనంగా సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమములో మలహార్ మండల మాజీ ఎంపీపీ యాదండ్ల రామన్న యాదవ్ కాటారం డివిజన్ ఉపాధ్యక్షులు కొడాలి చిన్న మల్లయ్య యాదవ్ మహాదేవపూర్ మండల మాజీ అధ్యక్షులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్ మరియు మరియు సీనియర్ విలేకరి లచ్చన్న యాదవ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలపారు.

# వేములవాడలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ తనిఖీ

**తరగతులకు రోజూ హాజరుకావాలి**
**ప్రణాళిక ప్రకారం చదవాలి**
**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో ఆకస్మిఖ తనిఖీ విద్యార్థులు తరగతులకు రోజూ హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని మహాత్మాజ్యోతి బాపూలే రెసిడెన్షియల్ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా కిచెన్ లోకి వెళ్లి పరిసరాలు, మెనూ చార్ట్ ప్రకారం భోజనం సిద్ధం చేశారా అని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో బియ్యం, పప్పులు గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యత, రిజిస్టర్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆరా తీశారు ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ రోజూ తరగతులకు హాజరు కావాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం చదవాలని, గత ప్రశ్న పత్రాలు సాధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి




జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. రోజు తీరిక సమయంలో ఆటలు ఆడాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తినకముందు తిన్న తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు.

# ప్రభుత్వ ఈఎన్ టీ డాక్టర్ ను సన్మానించిన సహ చట్టం నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చెవి,ముక్కు, గొంతు స్పెషల్ డాక్టర్ బండారి భరద్వాజ్ ని సన్మానించిన సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులు. సోమవారం రోజున కామారెడ్డి పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ బండారి భరద్వాజ్ ఎం.బి.బి.ఎస్., ఎం.డి. చెవి ముక్కు గొంతు స్పెషలిస్ట్ సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యుడు డి. రామచందర్ ముక్కు తో బాధపడుతూ శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది ఉన్న పేషెంట్ ను చికిత్స చేసి ఆపరేషన్ ద్వారా కేవలం ఒక్క రోజులోనే ప్రత్యేక చేసి సరికొత్త విధానంతో శస్త్రచికిత్స చేసి న ఘనత డాక్టర్ భరద్వాజ్ కి దక్కిందని తెలియజేస్తూ, కామారెడ్డి జిల్లా ఆస్పత్రిలోని అనేకమంది పేద ప్రజలకు, చెవి ముక్కు గొంతుతో బాధపడుతున్న రోగులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తరపున కామారెడ్డి జిల్లా ప్రతినిధులు, రాష్ట్ర డైరెక్టర్ ఏం.ఏ. సలీం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. రాజన్న కామారెడ్డి జిల్లా సలహాదారు టి. రామచందర్, మహిళా జిల్లా కార్యదర్శి భాగ్యలక్ష్మి, జిల్లా ప్రతినిధులు ఎం సుధాకర్, రాజు,ప్రదీప్ కుమార్, గౌరీ తదితరులు పాల్గొన్నారు.





# భవన నిర్మాణ కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి, లేబర్ కోట్లను రద్దు చేయాలి

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చర్యలను విడనాడాలి.**
**చంద్రశేఖర్ సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భవన నిర్మాణ సిఎస్ సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ విక్టర్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద భీమా మరణానికి 10 లక్షలు సహజమానానికి రెండు లక్షల పెంచుతూ శాశ్వత పక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 12 ను జూలై తేదీ 22 7 2025 నా విడుదల చేసింది. ఈ జీవోను విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు ట్రయల్ బేజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారు. 1996 భవన నిర్మాణ కార్మికులు కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గం కార్మికులకు అవసరంలేని సిఎస్ సంస్థ హెల్త్ టెస్టులు చేస్తూ బోర్డు నిధులను దుబార చేస్తున్నారు. తక్షణమే సిఎస్ హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరి కమిటీని నియమించి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులు ఖర్చు చేయాలి కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కంపెనీ నియమించకుండా ప్రభుత్వము కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టి కొట్టాలని చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2029 నుండి 2025 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 20 లక్షలు మంది ఉండగా 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం 239 రూపాయలు చొప్పున 15 లక్షల మంది కార్మికులకు 346.36 కోట్లు ప్రైవేటు బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారు. 13 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి



అన్యాయం చేస్తున్నారు. ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో నాలుగు మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి మిగతా ఎనిమిది స్కీములైన వివాహ కానుక ప్రస్తుత కానుక హాస్పిటల్ ఖర్చులు దహన సంస్కారాల ఖర్చులు వంటి తదితర స్కీములను ప్రభుత్వం బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారు. కార్మికులకు హెల్త్ టెస్టుల పేరుతో సిఎస్ఐ సంస్థకు 463 కోట్లు దోచిపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారిమల్లిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు అని అన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేపదకాలు అందించాలి అక్రమంగా భీమా కంపెనీలకు ఇచ్చిన 36 కోట్ల బోర్డులో జమ చేయాలి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలి. రెన్యూవల్ కానీ 13 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధ ప్రతిపాదన రెన్యువల్ చేయాలని లేకపోతే కార్మికులందరిని సవరించి పెద్ద ఎత్తున ఆందోళనలో పోరాటాల నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి సాయిబాబా ఈశ్వర్ భూపతి రెడ్డి శివరాజు లింగం భూమయ్య రమేష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ వేములవాడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బద్ది పోచమ్మ అమ్మకి ఘనంగా బోనాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర కార్పెంటర్ సొసైటీ వేములవాడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమని కి దర్శనాల రాములు చారి అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు ఘనంగా సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సనుగుల సత్యం చారి వేములవాడ రూరల్ మండలం అధ్యక్షులు చందన రవీందర్ చారి సంఘం ప్రధాన కార్యదర్శి బోగోజి ఆంజనేయులు చారి కోశాధికారి కాసర్ల కరుణాకర్ చారి గౌరవ అధ్యక్షులు ఇల్లంతకుంట గణేష్ చారి ఉపాధ్యక్షులు సంకోజి రామలింగం చారి దర్శనాల రాజు చారి కొత్తపల్లి శ్రీనివాస్ చారి కంచర్ల రమేష్ చారి నాయకులు సనుగుల నాగభూషణం కంచర్ల తిరుపతి వేములవాడ వీరాచారి రాజుచారి చంద్రగిరి నాగరాజు రాజూరి యజ్ఞ చారి రాజూరి వెంకట చారి రాజు సనుగుల రాజు సనుగుల రవి విశ్వనాధుల శంకరయ్య రవీందర్ నరసింగోజి రవీందర్ నరసింగోజీ రాజేశం ఆంజనేయులు మహిళలు తదితరులు పాల్గొన్నారు




# వేద సంస్కృతి పరిరక్షణకు వేములవాడ రాజన్న ఆలయం మరో ముందడుగు

**వేద పరీక్షలు, మూడు రోజుల వర్ణయాగానికి వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ఆహ్వానం**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయంలో వేద విద్యా పరిరక్షణ, ప్రోత్సాహానికి ప్రాధాన్యం ఇస్తూ జూలై 21 నుంచి జూలై 26, 2026 వరకు వేద పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ పరీక్షలు భీమేశ్వర సదన్ (మైత్రి గెస్ట్ హౌస్) సమీపంలో నిర్వహించబడనున్నాయి. దేశ నలు మూలల నుండి వివిధ ప్రాంతాల నుంచి వేద విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ వేదాధ్యయన ప్రతిభను ప్రదర్శించనున్నారు. వేద పారాయణం, మంత్రోచ్చారణ, స్వర శుద్ధి తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహం అందించనున్నారు. అదేవిధంగా, తెలం గాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారి ఆదేశాల మేరకు జూలై 30, 2026 నుంచి ఆగస్టు 1, 2026 వరకు మూడు రోజుల పాటు "వర్ణయాగం"ను ఘనంగా నిర్వహించనున్నారు. వేదోక్త విధానంలో నిర్వహించే ఈ మహాయాగం ద్వారా రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సకాలంలో వర్షాలు కురవడం, పాడిపంటలు సమృద్ధిగా పండడం, దేశంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. వర్ణయాగం వేద సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ సనాతన ధర్మ పరిరక్షణకు దోహదపడే విశిష్ట ఆధ్యాత్మిక కార్యక్రమంగా



భావించబడుతోంది. ఈ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు శ్రీ ఆది శ్రీనివాస్ ని ఆలయ అధికారులు మర్యాద పూర్వకంగా ఆహ్వానించారు. ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆదేశాల మేరకు ఆలయ డిప్యూటీ ఈవో నవీన్ కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగుల మహేష్, ఆలయ ఇన్‌చార్జ్ స్థానాచార్యులు నమ్మిలికొండ ఉమేష్, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు కలిసి కార్యక్రమాల వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు మాట్లాడుతూ, వేద పరీక్షలు మరియు వర్ణయాగం వంటి కార్యక్రమాలు వేద సంస్కృతి పరిరక్షణకు, యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడానికి, సమాజ శ్రేయస్సు కోసం సామూహిక ప్రార్థనలు నిర్వహించడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.

# ప్రజావాణిలో 121 దరఖాస్తులు స్వీకరణ

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్ విక్టర్.**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను అదనపు కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పాండు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం

**ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు**

**ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష**

**పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త: జూలై 20 :**

సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ - సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు, ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విసృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని, ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవడంలోనూ వారు సమర్థులేనని అన్నారు. ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు. ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విసృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా, దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు. నిజామాబాద్ కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, టి.లక్ష్మీకాంత్ రావు, పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, వెక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.








## వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ నేషనల్ లెవెల్ నాసా సెలక్షన్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం ముద్రకోల రాజు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థు లకు నేషనల్ లెవెల్ నాసా సెలక్షన్ రావడం జరిగింది. గత సంవత్సరం శ్రీ చైతన్య స్కూల్ కు సంబంధించిన పిల్లలు నోవా హోటల్ ప్రాజెక్టు నేషనల్ లెవెల్ గుర్తింపు పొందడం జరిగింది. విద్యార్థులు సాయి శ్రీనివాస్ రాజు సుప్రీత్, శివ కుమార్ ప్రమోద్ శివ కార్తీక్ సిన్నాను యువాన్ మరియు ా. జశ్వంత్ లు కలిసి అంతరిక్షంలో గ్రావిటీ మరియు దానికి సంబంధించిన ఫుడ్డు మరియు జీవన విధానం ఎలా ఉండాలి అన్నదానిపై ప్రాజెక్టు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుని నేషనల్ లెవెల్ లో రెండవ స్థానం రావడం జరిగింది. ఏజీఎం ముద్ర కుల రాజు మాట్లాడుతూ నాసా లాంటి ఒక ప్రోగ్రాం ని శ్రీ చైతన్య వాళ్లు పిల్లలకి అందుబాటులో ఉంచి దానికి సంబంధించిన అన్ని రకాలుగా పిల్లలకి వెంటే ఉంది ఆ ప్రాజెక్టు సక్సెస్ అవ్వడానికి సహకరించడం వంటి యాజమాన్యానికి ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏజీఎం ముద్రకోల రాజు అకాడమీకు కోఆర్డినేటర్స్ సునీల్ కుమార్ మమత ప్రిన్సిపాల్ సుదేశీ డిన్ అంజయ్య సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రవళిక , శివాని ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ హరీష్ అరుణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్ పిటి సుధాకర్, మారుతి, కవిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.








## చిరు వ్యాపారులను ఆలయం వద్ద నుండి తీసువేయద్దు

**సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి. రాములు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ, బీమన్న దేవాలయం వద్ద చిరు వ్యాపారాలు చేసే కొబ్బరి కాయలు, పసుపు, కుంకుమ, అమ్మే వారి వద్ద మున్సిపల్ వారు తైబజార్ పన్ను వసూలు చేస్తున్నారని, ఇప్పుడేమో మున్సిపల్ కమీషనర్ వీధి వ్యాపారులను తొలగిస్తామని చెబుతున్నారని చిరు వ్యాపారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద కానీ బ్యాంక్ ల మీద గానీ ఆధారపడకుండా స్వయం ఉపాది పొందుతున్నవారి మీద వ్యాపారాలు తీసేయ్యండని చెప్పడం సమంజసం కాదని, సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి. రాములు అన్నారు. పన్నులు వసూలు చేస్తున్నప్పుడు వారికి సౌకర్యాలు కల్పించాల్సింది పోయి, వ్యాపారాలను తొలగించమనడం బావ్యం కాదని, గుడి వద్ద గంపల్లో గాజులు పెట్టుకొని అమ్మే వారిని సైతం అమ్మవద్దని చెప్పడం సరైనది కాదని, చిరువ్యారులకు ఒక వైపు లోన్స్ ఇస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊదర గోడుతున్నాయని క్షేత్రస్థాయిలో మాత్రం వ్యాపారాలానే ముయ్యమంటున్నారని, ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాసారం. పద్మ, తాండ్ర మణెమ్మ, తదితర చిరువ్యాపారులు పాల్గొన్నారు.



## చిన్నారుల వైద్యానికి అబ్దుల్ కలాం ట్రస్ట్ చేయూత..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జులై 20:**

పెద్దపల్లి జిల్లా ఎల్లంపల్లి గ్రామానికి చెందిన కునారపు గోపీకృష్ణ చిన్నారులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారి వైద్య చికిత్స కోసం డా. ఏపీజే అబ్దుల్ కలాం ట్రస్ట్ ఆర్థిక చేయూత అందించింది. ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవికుమార్ నాయక్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు త్వరగా కోలుకోవాలని ట్రస్ట్ సభ్యులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ శ్రీకాంత్, వైస్ చైర్మన్ గర్మిళ్ల సాయికిరణ్, ట్రస్ట్ సభ్యుడు కుమార్ బుజ్జి, వార్డు సభ్యుడు అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**నీలగిరి వార్త**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామారావు మాట్లాడుతూ జయన్న ప్లాంట్ ఏర్పాటు చేసిన జయపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి సతీమణి సరిత, ఉప సర్పంచ్ జనగామ రాజెశ్వరరావు, మాజీ సర్పంచ్ ఎడ్ల సువర్ణ(సునియం), విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ తక్కలపల్లి వెంకటరావు, బిజెపి మండలాధ్యక్షుడు పారుపల్లి కొండారెడ్డి, టి ఎస్ సి ఎస్ చైర్మన్ ఎడవల్లి కొండారెడ్డి, ఏఎం సి డైరెక్టర్ తునికి రవి, రాజపల్లి సర్పంచ్ మల్లారెడ్డి, చిలుకూరి సర్పంచ్ అంతడుపుల కస్తూరి పాలకవర్గం, ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠీచార్జీ అమానుషం

**నీట్ పేపర్ లీకేజీ దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యాయం కోరుతూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జీ చేయడం అత్యంత అమానుషమని, ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన తీవ్రమైన కుంభకోణమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన అసలు సూత్రధారులను కాపాడుతూ, న్యాయం కోరుతున్న విద్యార్థులపై పోలీసు బలప్రయోగానికి పాల్పడటం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై లాఠీలు ఎత్తడం సిగ్గుచేటని అన్నారు. పేపర్ లీకేజీకి బాధ్యులైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఈ వ్యవహారంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ యువతకు నాణ్యమైన, పారదర్శకమైన విద్యా వ్యవస్థను అందించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని, కానీ పరీక్షల నిర్వహణలో వరుస వైఫల్యాలు, అవినీతి, నిర్లక్ష్యంతో విద్యార్థుల విశ్వాసాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోందని విమర్శించారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, పోలీసుల దౌర్జన్యంపై స్వతంత్ర విచారణ జరిపించాలని, నీట్ పేపర్ లీకేజీ కుట్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని టి. రామకృష్ణ డిమాండ్ చేశారు.




# తాండూరులో అట్టహాసంగా శ్రీ కనక దుర్గమ్మ ఎగ్జిబిషన్

**ప్రారంభించిన మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి**

**తాండూరు, జూలై 20 :**

తాండూరు లో శ్రీ కనక దుర్గమ్మ ఎగ్జిబిషన్ అట్టహాసంగా తాండూరు మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం తాండూరు పట్టణంలోని విలియమున్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాండూరు లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పట్టణ ప్రజలతో పాటు చుట్టూ ప్రాంతాల సందర్శించి ఆదరించాలని సూచించారు. ఎగ్జిబిషన్ ఏర్పాటుతో పిల్లలకు, కుటుంబ సభ్యులకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులకు ప్రజలు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, ఎగ్జిబిషన్ నిర్వాహకులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.









# ఎస్ఐఆర్ పై పార్టీ నాయకులు ఎవరూ నిర్లక్ష్యంగా ఉండొద్దు

**మధుయాష్కి గౌడ్**

**డివిజన్ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులతో ఎస్ ఐ ఆర్ పై సమీక్ష సమావేశం**

**హాజరైన కోఆర్డినేటర్ కేశం నాగరాజు గౌడ్**

ఎస్ఐఆర్ పై ఎవరు నిర్లక్ష్యం వహించవద్దని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు ఎనిమినేషన్ ఫామ్ ను నింపి బీఎల్ఓ లకు అందజేసేలా కృషి చేయాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై పార్టీ ముఖ్య నేతలు మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఎల్ఎ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని ఈరోజు హయత్ నగర్ టీ నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ నుంచి ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ గా గీత కార్మిక సహకార సంస్థ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పార్టీ నాయకులు, బిఎల్ఏ ల భాగస్వామ్యం మరింత పెంచేలా సీఎం రేవంత్ రెడ్డి , ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గార్లు ఆదివారం నిర్వహించిన జూమ్ మీటింగ్ లో మార్గ నిర్దేశం చేశారన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఉత్సాహంగా పాల్గొన్న వారందరికీ పార్టీ పరంగా ప్రోత్సాహం ఉంటుందని, రేపు నామినేటెడ్ పదవుల్లోనూ అవకాశాలు వారికే ఉంటాయని సూచించారు. అంతేకా కుండా రాహుల్ గాంధీ గారిని, సీఎం గారిని కూడా కల్పించి అభినందనలు తెలియ జేస్తామని సూచించారు. బిజెపి ప్రభుత్వం ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓట్లు తొలగింపుతో లబ్ధి పొందాలని చూస్తుందని, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాలలో ఇదే జరిగిందని వివరించారు. కాబట్టి ప్రతి కాంగ్రెస్ నాయకుడు కార్యకర్త పూర్తి అప్రమత్తతో ఉండాలని, రోజువారీగా బూత్ ల వారీగా బిఎల్ఏలు, సూపర్వైజర్లు టీపీసీసీకి నివేదిక అందయ్యాలని సూచించారు. నియోజకవర్గంలో 30 శాతమే ఎన్యూమరేషన్ ఫామ్స్ తిరిగి వచ్చాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ ప్రక్రియను డివిజన్ల వారీగా నియమించిన పార్టీ సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, రోజువారీగా నివేదిక అందజేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో ప్రతిరోజు తాము ఇక్కడి పార్టీ కార్యాలయంలో అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా మధుయాష్కి.. తన ఎన్యుమరేషన్ ఫామ్ ను నింపి అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుజాత నాయక్ , డివిజన్ అధ్యక్షులు నర్సింహా యాదవ్ , చెన్నగోని రవీందర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు , జిల్లా ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి లు దేరంగుల కృష్ణ , స్వర మాధవి , అధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్ , కార్యదర్శి లతా గౌడ్ , నాయకులు రమేష్ నాయక్ , కంచర్ల కవిత , విద్యా రెడ్డి, దిండు ప్రవీణ్ గౌడ్, అనసూయ, జాంగిర్ బాబా గౌడ్ , షరీఫ్ , షేక్ షాకీర్, దివాకర్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థి సుశాంత్ కు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే

**తాండూరు, జూలై 20 :**

గాయపడిన విద్యార్థి సుశాంత్ కు సిఎంఆర్ఎఫ్ చెక్కును తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అందజేశారు. గత కొన్ని రోజుల క్రితం బషీరాబాద్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు జరుగుతుండగా విద్యార్థి సుశాంత్ పై చెట్టు కొమ్మ అకస్మాత్తుగా విరిగి తలపై పడి, తలకు గాయమై హైదరాబాద్ లోని ఆలివ్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇటీవలే కోలుకున్న సుమంత్ కు రూ.1,43,200/- విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కును తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అందజేశారు.



# సర్ ప్రక్రియలో 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడం గర్వకారణం

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు, జూలై 20 :**

యాలాల్ మండలం అచ్చుతాపూర్ గ్రామంలో బూత్ నంబర్ 187లో సర్ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విజయం వెనుక అహర్నిశలు శ్రమించిన అధికారులు, అన్ని పార్టీల బీఎల్ఏలకు బీఎల్ఓకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మీ అంకితభావం వల్లే ఈ కార్యక్రమం విజయవం తమైందన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటరే మూలస్తంభం, ప్రతి అర్హుడైన వ్యక్తి ఓటరు జాబితాలో ఉండటం, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగడం మనందరి బాధ్యత అన్నారు. ఈ బాధ్యతను మన నియోజకవర్గం అత్యంత సమర్థవంతంగా నిర్వర్తించడం గర్వకారణం అని తెలిపారు. బీఎల్ఏ సత్యప్ప గౌడ్ కు, బీఎల్ఓ జ్యోత్స్న కు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిరీష వెంకటయ్య, సర్ నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రావు, ఏఎంసి చైర్మన్ పట్లోళ్ళ నర్సింలు, పార్టీ అధ్యక్షుడు మహిపాల్, మధు సుధన్ రెడ్డి, అధికారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలు కూరవాలని యాగం



**పాల్గొన్న ఎమ్మెల్యే, నేతలు**

**తాండూరు, జూలై 20**

వర్షాలు కూరవాలని ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాగం చేశారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని గంజ్ ఆవరణలో ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



రుద్రాభిషేకం, జలాభిషేకం పంచసూక్త, హోమ సహిత, వరుణ యాగం నిర్వహించారు. ఈ యాగంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి , మున్సిపల్ ఛైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఖడ్గం వీరేందర్, నేతలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండలంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్త్యంతర శిక్షణ ప్రారంభం

**నీలగిరి వార్త :**

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన బోధనను అందించి విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఖీూచీ) కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ మండలంలోని ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజుల వృత్త్యంతర శిక్షణ శిబిరాన్ని సోమవారం మండల విద్యాధికారి కేతిరి దామోణ తదితర అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. మల్లాపూర్ మండలున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ పర్సన్స్ విజయకుమార్, ప్రవీణ్ , మహేశ్ సందర్శించారు. రిసోర్స్ పర్సన్స్ గా శివకుమార్, రాజేందర్, నిరంజన్, రాజమల్లేష్ వ్యవహరించారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయుల వృత్తి నైపుణ్యాలు మరింత మెరుగుపడి, విద్యార్థుల అభ్యసన ఫలితాలు గణనీయంగా పెరుగుతాయని మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.